ప్రజాశక్తి

మంగళవారం 7 మార్చి 2023 8 పేజీలు

ప్రకాశం

బాపట్ల

నీటికోసం రోడ్డెక్కిన మిర్చి రైతులు

రహదారిపై ధర్నా నిర్వహిస్తున్న రైతులు

ప్రజాశక్తి-మేదరమెట్ల

మిర్చిపంటకు నీటిని సరఫరా చేయాలని కోరుతూ కోరిశపాడు మండల పరిధిలోని రాచపూడి గ్రామ రైతులు రహదారిపై సోమవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ మిర్చి పంటకు రెండు తడుల నీరు అవసరమని తెలిపారు. అయితే గత 20 రోజులుగా తమ పొలాలకు నీరు పొలాలకు రాకుండా పై గ్రామాల వారు నిలుపుదల చేస్తున్నారని తెలిపారు. ఈ విషయం గురించి ప్రాజెక్టు డిఇకి అనేక సార్లు విన్నవించుకున్నా ప్రయోజనం లేకుండా పోయినట్లు తెలిపారు. నీటి సమస్య తీర్చేంత వరకు రహదారిపై లేచేది లేదని తెలిపారు. ఈ విషయం గురించి తెలుసుకున్న గుండ్లకమ్మ ప్రాజెక్టు డిఇ ఆందోళన కారుల వద్దకు వచ్చి మాట్లాడారు. నేటి నుంచి మీరు ఇస్తామని, అధికారులు, పోలీసులు, గ్రామ రైతులు కూడా ముందు గ్రామాల వారు నీరు ఆపకుండా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. దీంతో రైతులు తమ ఆందోళనను విరమించారు. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడబు ఎం. ఆంజనేయులు మాట్లాడుతూ గతంలో టిడిపి హయాంలో వర్షాలు లేక రైతు నష్టయినట్లు తెలిపారు. ప్రస్తుతం వైసిపి ప్రభుత్వంలో అతివృష్టితో మిరప తోటలో దెబ్బతిన్నట్లు తెలిపారు. ఇప్పుడు మిర్చి పంటకు నీరు అందకుండా అధికారులు చోద్యం చూస్తున్నారు. కౌలు రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు రాయిని వినోద్ బాబు మాట్లాడుతూ ఏ ప్రభుత్వం అధికారంలో ఉన్న రైతుల గురించి పట్టించుకునే పరిస్థితి లేదని తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌలు రైతు సంఘం కార్యదర్శి తలపనేని రామారావు కౌలు రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యులు శ్రీకాంత్, రైతులు పాల్గొన్నారు.

తెరపైకి ప్రలోభాలు

- గెలుపుపై నమ్మకం లేక పార్టీల అభ్యర్థులు అడ్డదారులు
- ఉపాధ్యాయ ఓట్ల కోసం డబ్బులు పంచేందుకు సన్నాహాలు
- ప్రలోభాలకు లొంగవద్దని పిడిఎఫ్ అభ్యర్థుల విన్నపం

ప్రజాశక్తి-ఒంగోలుబ్యూరో

మేధావుల ఎన్నికలనూ కలుషితం చేసేందుకు ప్రధాన రాజకీయ పార్టీలు సన్నాహాలు చేస్తున్నాయి. ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా వ్యూహాలు రచిస్తున్నారు. ఇప్పటి వరకూ పార్టీ సమావేశాల్లో గెలుపుకోసం పనిచేయాలని కార్యకర్తలకు పిలుపు నిచ్చారు. పరిస్థితి బోధపడింది. ఉద్యమాలకు నేతృత్వం వహించే అభ్యర్థులకే ఆదరణ కనిపిస్తోంది. ఏం చేయాలో దిక్కుతోచని పరిస్థితి వచ్చింది .దీంతో సాధారణ ఎన్నికల్లో మాదిరిగానే డబ్బు పంచాలనే ఆలోచనకు వచ్చారు. ఉపాధ్యాయ ఎన్నికకు పోటీచేసిన ఓ పార్టీ అభ్యర్థి డబ్బులు ఇవ్వాలనే ఆలోచనకు వచ్చారు. పార్టీ నేతలకు సంకేతాలు ఇచ్చారు. ప్రచారంలో పెట్టారు. ఉపాధ్యాయు ఓటర్లకు రూ.5వేల నుంచి రూ.6వేలు ఇవ్వాలని భావిస్తున్నారు. ప్రభుత్వ ఉపాధ్యాయులు ఈ ప్రలోభాలకు లొంగే అవకాశం లేదు. వేతనాలు తక్కువగా ఉన్న ప్రయివేటు ఉపాధ్యాయులను ప్రలోభాలకు గురిచేస్తున్నారు. వాస్తవానికి ప్రభుత్వ ఉపాధ్యాయులకు అండగానే ప్రయివేటు ఉపాధ్యాయులు కూడా ఉండాలనే భావనలో ఉన్నారు. వీరిపై విద్యాసంస్థల యజమానుల వత్తిళ్లు తీవ్రంగానే ఉన్నాయి. ప్రయివేటు సైన్యంతోనే ఈ ఎన్నికలను కలుషితం చేయాలనే ఆలోచనలో పార్టీలు ▶ 2లో

సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా

గ్రాడ్యుయేట్ నియోజకవర్గ పిడిఎఫ్ ఎమ్మెల్సీ అభ్యర్థి మీగడ

ప్రజాశక్తి- సంతనూతలపాడు రూరల్

నాగులుప్పలపాడులో మాట్లాడుతున్న మీగడ వెంకటేశ్వరరెడ్డి

ఎమ్మెల్సీగా తమను గెలిపిస్తే ఉద్యోగులు, నిరుద్యోగులు, ప్రజాసమస్యల పరిష్కారం కోసం నిరంతరం కషి చేస్తామని ప్రకాశం,నెల్లూరు, చిత్తూరు జిల్లాల గ్రాడ్యుయేట్ నియోజకవర్గ పిడిఎఫ్ అభ్యర్థి మీగడ వెంకటేశ్వర రెడ్డి తెలిపారు. సంతనూతలపాడులో సోమవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకటేశ్వరరెడ్డి మాట్లాడుతూ ఉపాధ్యాయుడిగా, విద్యావంతుడుగా ప్రజా సమస్యలపై తనకు స్పష్టమైన అవగాహన ఉందన్నారు. ప్రజా సమస్యలపై అనేక ఏళ్లుగా శాసన మండలిలో పోరాడుతుంది పిడిఎఫ్ ఎమ్మెల్సీలేనని తెలిపారు. ఈ సందర్భంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం,ఎంపిడిఒ, ఎన్ఎస్‌పి, విద్యుత్ కార్యాలయం, పశు వైద్యశాల, సచివాలయాలు,సబ్ రిజిస్ట్రార్, తహ శీల్దారు కార్యాలయాలను సందర్శించి తనకు ఓట్లు వేయాలని అభ్యర్థించారు. అనంతరం పేర్నమిట్టలోని బివిసుబ్బయ్య స్కూల్‌లో ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షుడు కాలం సుబ్బారావు, జిల్లా నాయకులు బంకా సుబ్బారావు, మండల నాయకుడు ఎ.భగత్ సింగ్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు నెరుసుల వెంకటేశ్వర్లు,మండల నాయకులు అన్నవరపు శేషారావు, తేళ్ల ప్రభుదాసు, జెవివి జిల్లా నాయకులు కోదాటి కోటేశ్వరరావు, జిఎంపిఎస్ రాష్ట్ర నాయకుడు కిలారి పెద్దబ్బాయి, రైతుసంఘం మండల నాయకుడు కరిచేటి హనుమంతరావు, ఐద్వా మండల అధ్యక్షులు బంకా పద్మ తదితరలు పాల్గొన్నారు.

మద్దిపాడు : ప్రకాశం,నెల్లూరు, చిత్తూరు జిల్లాల గ్రాడ్యుయేట్ నియోజకవర్గ పిడిఎఫ్ అభ్యర్థి మీగడ వెంకటేశ్వర రెడ్డి మద్దిపాడులో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన సచివాలయం, తహశీల్దారు కార్యాలయం, నాగార్జున, నారాయణ ఉన్నత పాఠశాలను సందర్శించి తన ఓట్లు వేయాలని అభ్యర్థించారు. ఈ సందర్భంగా వెంకటేశ్వరరెడ్డి మాట్లాడుతూ తనను గెలిపిస్తే ఉద్యోగ నిరుద్యోగ యువత ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి కషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షుడు కాలంసుబ్బారావు, మండల కార్యదర్శులు షేక్ కాశిం, ఉబ్బా ఆదిలక్ష్మి, జెవివి నాయకుడు కనపర్తి సుబ్బారావు, వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి ఉబ్బా వెంకటేశ్వర్లు. సీనియర్ నాయకులు పావులూరి, అంజయ్య, కాకుమాను సుబ్బారావు, అంజయ్య, జె. వెంకట్రామి రెడ్డి,న జజ్జర, ఉషారాణి పాల్గొన్నారు.

నాగులుప్పలపాడు : ఉద్యోగ ,కార్మికులు ,పెన్షనర్ల సమస్యల పరిష్కారం కోసం నీతి నిజాయతీగా పనిచేసే పిడిఎఫ్ అభ్యర్థులను ఎమ్మెల్సీ ఎన్నికల్లో గెలిపించాలని శాసనమండలి పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి మీగడ వెంకటేశ్వరరెడ్డి కోరారు. మండలపరిధిలోని ఉప్పుగుండూరు, నాగులుప్పలపాడు, గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా సచివాలయాలు, ప్రయివేట విద్యాసంస్థలను సందర్శించారు. తనను ఎమ్మెల్సీ గెలిపిస్తే ప్రజా సమస్యలపై శాసనమండలిలో గళం వినిపిస్తాం తెలిపారు. తనకు మొదటి ప్రాదాన్యత ఓటువేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, ప్రజాసంఘాల నాయకులు పాల్గొన్నారు.

తెరపైకి ప్రలోభాలు

(మొదటి పేజీ తరువాయి)

ఉన్నాయి. ఇప్పటి వరకూ మూడుసార్లు పిడిఎఫ్ తరపున పోటీచేసిన అభ్యర్థులే గెలిచారు. ఇదే ఒరవడి కొనసాగుతోంది. ఈ ఎన్నికల్లో పార్టీల నుంచి పోటీచేసినా గెలుపుపై నమ్మకం లేదు. అందుకే అడ్డదార్లు తొక్కుతున్నారు. గత ఎన్నికల్లో ఈతరహా అక్రమ వ్యవహారాలు లేవు. పంపిణీలు ఉంటాయనే చర్చ తెరపైకి తెచ్చినా ఆఖరు ఘట్టంలో అవేవీ కనిపించలేదు. అనివార్యంగా పిడిఎఫ్‌వైపే ఓటర్లు మొగ్గ చూపారు.ఈ ఎన్నికల్లో పార్టీల నుంచి పోటీచేస్తున్న అభ్యర్థుల కోసం రెండు పార్టీల్లోనూ ఎమ్మెల్యేలు, ఇన్‌ఛార్జులు సమావేశాలు పెట్టి గగ్గోలు పెడుతున్నారు. రెండు పార్టీల అభ్యర్థులకు గెలుపుపై ధీమాలేదు. ఉద్యోగులతోపాటు అనేక రంగాల్లో కార్మికులు, కాంట్రాక్టు ఉద్యోగులు, వివిధ వర్గాల ప్రజలు చేసే ఉద్యమాలకు పిడిఎఫ్ ఎమ్మెల్సీలు అండగా ఉండటమే ఇక్కడ ప్రధాన పార్టీలకు సమస్యగా మారింది. గతంలో చంద్రబాబు హయాం లోనూ పిడిఎఫ్ ఎమ్మెల్సీలు కీలకపాత్ర పోషించారు. ప్రస్తుతం జరుగుతోన్న పిఆర్‌సి, సిపిఎస్ రద్దు ఉద్యమాల్లోనూ పిడిఎఫ్ ఎమ్మెల్సీలు ప్రధాన భూమిక పోషిస్తున్నారు. వీటిని నియంత్రిం చాలంటే పిడిఎఫ్ ఎమ్మెల్యేలపై వేటు పడాలనే ఆలోచనలో పార్టీలున్నాయి. అంటే ప్రజాపోరాటాలు చేయడం పార్టీలకు ఇష్టం లేదు. మండలిలో పిడిఎఫ్ నుంచి గెలిచిన ఎమ్మెల్సీలు ఉంటే ఇరకాటంలో పడతామనే భయంతోనే రెండు పార్టీలు అభ్యర్థులను రంగంలోకి దింపాయి. ఈ విషయంలో పాలకప్రతిపక్షపార్టీలు రెండూ ఒకే దారిని ఎంచుకున్నాయి. ఉద్యమాలకు నేతృత్వం వహించే అభ్యర్థులు గెలిస్తే అక్కడ కూడా మళ్లీ ఇవే సమస్యలు ప్రస్తావిస్తారనే భయం పాలక ప్రతిపక్ష పార్టీలకు పట్టుకుంది. ప్రజాగొంతుగా ఉన్న పిడిఎఫ్‌పై పోటీకి వైసిపి, టిడిపి పార్టీలు అభ్యర్థులను దింపాయి. ఈ ఎన్నికలు అధికారం మార్పిడి కోసం కాదు. కేవలం మేధావులను మండలికి పంపేందుకు జరిగేవి. ఉపాధ్యాయులనుంచి, గ్రాడ్యుయేట్ల నుంచి ఎన్నుకోవాలి. ఈ ఎన్నికలను కూడా పూర్తిగా పార్టీల రంగు పులిమారు. పార్టీ సమావేశాలు వాడివేడిగా సాగుతున్నాయి. ఈ ఎన్నికలే కీలకమంటూ టిడిపి నేతలు కార్యకర్తలకు నూరిపోస్తున్నారు. పార్టీకి ప్రతిష్టాత్మకమంటూ ప్రచారం చేస్తున్నారు. పాలక పక్షం కూడా గెలుపుకోసం అన్ని రకాలుగా అధికారాన్ని వినియోగిస్తోంది. వాలంటీర్లు, సచివాలయ వ్యవస్థలను పూర్తి గా వాడుకునే యత్నంలో ఉంది. అన్ని మార్గాలు అన్వేషిస్తున్నారు. పార్టీ ఎమ్మెల్యేలపైనా అధిష్టానం నుంచి ఒత్తిళ్లు పెరుగుతున్నాయి. సమావేశాలు పెట్టి కార్యకర్తలను సమాయత్తం చేస్తున్నారు. ఇక పిడిఎఫ్ తరుపున ఎమ్మెల్సీలు, ఉపాధ్యాయ సంఘాలు, ఉద్యోగసంఘాలు, ప్రజాసంఘాల నేతలు, సిఐటియు, ఎఐటియుసి తదితర కేంద్ర కార్మిక సంఘాలు, విద్యార్థి యువజన సంఘాలు, సైన్సు సంఘాలు ప్రచారంలోఉన్నాయి. అన్ని వర్గాల ప్రజల తరుపున మండలిలో ఎప్పటి లాగే గొంతెత్తుమని చెబుతున్నారు. రాజకీయపార్టీలు పెట్టే ప్రలోభాలకు లొంగవద్దని పిడిఎఫ్ ఎమ్మెల్సీలు, పోటీచేస్తున్న పిడిఎఫ్ అభ్యర్థులు ఓటర్లను అభ్యర్థిస్తున్నారు.

సింగరకొండ తిరునాళ్లకు పటిష్ట భద్రత: ఎస్‌పి

భద్రతా ఏర్పాట్లపై అధికారులకు సూచనలిచ్చిన ఎస్‌పి

ప్రజాశక్తి-అద్దంకి

సింగరకొండ ప్రసన్నాంజనేయ స్వామి తిరునాళ్ల సందర్భంగా 700 మంది పోలీసులతో పటిష్ట భద్రతా ఏర్పాట్లు చేశామని జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ తెలిపారు. సోమవారం ఉదయం జిల్లా ఎస్పీ అద్దంకిలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన సింగరకొండ ప్రసన్నాంజనేయ స్వామి, లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయాల వద్ద జరగబోయే తిరునాళ్ల నేపథ్యంలో భద్రతా ఏర్పాట్లను స్వయంగా పరిశీలించారు. భద్రత విషయంలో అధికారులకు పలు సూచనలు చేశారు. దేవాలయ ప్రాంగణ పరిసరాలు, ప్రవేశ మార్గాలు, క్యూలైన్లు, పార్కింగ్ స్థలాలు, ప్రభలు ఉంచే ప్రదేశాలు, ఎగ్జిబిషన్ జరిగే స్థలాల వద్ద భద్రత, బందోబస్తు ఏర్పాట్లపై సమీక్షించారు. ఈ సందర్భంగా ఎస్‌పి మాట్లాడుతూ సింగరకొండ తిరునాళ్లకు సుమారు 4 లక్షల మంది భక్తులు విచ్చేసే

సింగరకొండలో భద్రతా ఏర్పాట్లను పరిశీలిస్తున్న బాపట్ల ఎస్‌పి వకుల్ జిందాల్

అవకాశం వుంటుందని అన్నారు. తిరునాళ్ల ప్రశాంతంగా నిర్వహించేందుకు దాదాపు 700 మంది పోలీస అధికారులు, సిబ్బందితో పకడ్బందీగా భద్రతా ఏర్పాట్లు తీసుకుంటున్నామన్నారు. పూర్తిస్థాయి బందో బస్తుతో అప్రమత్తంగా ఉంటూ, ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా పటిష్ట చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా భద్రతా చర్యలపై పోలీసు అధికారులు, ఆలయ పెద్దలతో సమీక్ష నిర్వహించామని పేర్కొన్నారు. తిరునాళ్ల జరిగే ప్రాంతంలో దొంగతనాలు, అసాంఘిక చర్యలకు తావు లేకుండా ప్రత్యేక నిఘా ఉంచినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ ఆలయంలో నిర్వహించిన ప్రత్యేక పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు. జిల్లా ఎస్పీ వెంట చీరాల డిఎస్‌పి పి శ్రీకాంత్, డిఎస్‌బి ఇన్‌స్పెక్టర్ ఎ శ్రీనివాస్, అద్దంకి సిఐ రోశయ్య, అద్దంకి, మేదరమెట్ల ఎస్ఐలు, ఆలయ కమిటీ సభ్యులు తదితరులు ఉన్నారు.

మా పొలాలను రక్షించండి

రైతుల నిరసన

ప్రజాశక్తి-చీరాల

పంట పొలాల్లో ఇసుక తవ్వకాలు అక్రమంగా జరుపుతున్నారని, గ్రామంలో అక్రమంగా ఇసుక తవ్వకాలు జరిపితే పంట పొలాల్లో దిగుబడి శాతం తగ్గుముఖం పడుతుందని, తద్వారా రైతులు ఇబ్బందులు ఎదుర్కోవాల్సి ఉంటుందని మండల పరిధిలోని కావూరివారిపాలెం రైతులు పేర్కొన్నారు. గ్రామంలోని పంట పొలాల్లో కొందరు ఇసుక తవ్వకాలు చేసేందుకుగాను కావూరివారి పాలెం పరిధిలోని రాయల్ మెరైన్ ఫ్యాక్టరీ సమీపంలో సర్వే నెంబర్ 526-546 వరకు ట్రాక్టర్లు వెళ్లేందుకు గాను చదును చేసి ఉంచారు. ఈ క్రమంలో పరిస్థితిని పసిగట్టిన గ్రామ రైతులు సోమవారం పంట పొలాల వద్ద ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తవ్వకాలు జరిపితే పంట భూములు చౌడు భూములుగా మారతాయని అన్నారు. ఈ క్రమంలో పంటలు పండక చిన్న, సన్నకారు రైతులు రోడ్డున పడతారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ క్రమంలోనే సంతకాలు సేకరించి సోమవారం జిల్లా కలెక్టరుకు అందించారు. వెంటనే తవ్వకాలు ఆపాలని ఈ సందర్భంగా వారు కోరారు. కార్యక్రమంలో స్థానిక రైతులు దేవళ్ల రమణయ్య, కొమ్మనబోయిన వెంకటరావు, బడుగు వెంకటేశ్వర్లు, కొమ్మూరి జేసుదాస్, దుడ్డు అంకమ్మరావు, మిక్కిలి కిషోర్, కాటి దేవదానం తదితరులు పాల్గొన్నారు.

పొలాల వద్ద నిరసన తెలియజేస్తున్న రైతులు

వ్యవసాయ విద్యార్థుల కార్యక్రమాలపై శాస్త్రవేత్తల పరిశీలన

ప్రజాశక్తి-కొత్తపట్నం

రైతులను సస్యరక్షణ పద్ధతులు చీడపీడల నివారణ వంటి విషయాలపై విద్యార్థులకు అవగాహన కల్పించాలని డాట్ సెంటర్ ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ పి రాజశేఖర్ సూచించారు. కొత్తపట్నం అల్లూరు గ్రామాలలో గ్రామీణ అవగాహన పని అనుభవాన్ని తర్ఫీదు పొందుతున్న వ్యవసాయ విద్యార్థులను కలిసి వారి కార్యక్రమ వివరాలను తెలుసుకున్నారు. కొత్తపట్నం రైతు భరోసా కేంద్రంలో విద్యార్థుల కార్యక్రమాలపై పరిశీలించారు. రైతులకు ఆయా కాలాల్లో వేసే పంటలకు ఆశించే పురుగులు, తెగుళ్లు, పోషక లోపాలపై రైతులకు ఎటువంటి సూచనలు చేయాలో వివరించారు. వ్యవసాయ విద్యార్థులు ముఖ్య పంటల్లో వచ్చే పురుగు తెగుళ్లను గుర్తించి రైతులకు నివారణ పద్ధతులు తెలపాలని పేర్కొన్నారు. రైతు భరోసా కేంద్రాల ద్వారా రైతులు పొందుతున్న సేవలను డాక్యుమెంట్ చేయాలన్నారు. గ్రామంలోని రైతులకు ఏయే విషయాలపై శిక్షణ అవసరమవుతుందో వారికి శిక్షణ కల్పించాలని పంట సాగుకు మెళకువలు వివరించాలని తెలియజేశారు ఆచార్య ఎన్‌జి రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం అందజేస్తున్న సూచనలు, సలహాలు, వ్యవసాయ సమాచార వేదికల ద్వారా రైతులకు అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏరువాక కేంద్రం శాస్త్రవేత్తలు డాక్టర్ సిహెచ్ వరప్రసాదరావు, డాక్టర్ జి రమేష్, కొత్తపట్నం మండల వ్యవసాయ అధికారి మోహన్‌రెడ్డి, అల్లూరు, కొత్తపట్నం గ్రామ వ్యవసాయ సహాయకులు, వ్యవసాయ విద్యార్థులు పాల్గొన్నారు.

దావా సమను - ఆర్డర్ 5 అండ్ రూల్ 5 సి.పి.సి.
మహారాజశ్రీ మార్కాపురం సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
ఓ.ఎస్. నెం: 346/2014

ముడియం చిన్న నాగిరెడ్డి. ...Plaintiff

Vs

ముడియం సుబ్బారెడ్డి (Died) His LRs
ముడియం రామలక్ష్మమ్మ మరియు ఇతరులు. ...Defendants

6వ ప్రతివాది:-
దప్పిలి గీతలక్ష్మి, భర్త: మోహన్‌రెడ్డి, వయసు: 36 సంIIలు, హిందూ, గృహిణి, కేరాఫ్: డి. రామక్రిష్ణారెడ్డి, తండ్రి: లక్ష్మిరెడ్డి, క్రిష్ణంరాజుపల్లి గ్రామం, పొదలకొండపల్లి పోస్టు, గిద్దలూరు మండలం. సెల్: 9296562295.

పై నెంబరు దావా షెడ్యూలు మిద్దె, ఇల్లు, హక్కును డిక్రీ చేయమని కోరుతూ వాది మీ మీద పై నెంబరు దావాను దాఖలు చేసినాడు. ఇందు విషయమై నీకు పలు పర్యాయములు సమన్లు పంపినా అవి నీకు ముట్టని కారణంగా పేపరు దావా సమను ద్వారా నీకు తెలియజేయునది ఏమనగా 3-4-2023వ తేదీ ఉదయం 10:30 గంIIలకు పై కోర్టులో నీవు స్వయముగా గానీ, ప్లీడరు ద్వారా గానీ హాజరై నీ ఆక్షేపణలు తెలుపుకొనవలసినది. లేనియెడల నీ పరోక్షమందు విచారించి తీర్మానించబడును.

(కోర్టు వారి అనుమతితో)
వాయిదా: 3-4-2023
మార్కాపురం
వి. శ్రీనివాసరావు
అడ్వకేట్,
మార్కాపురం.

IN THE COURT OF THE MVACT CUM II ADDL CHIEF JUDGE CITY CIVIL COURT: AT HYDERABAD
O.P.No. : 685 of 2021

Between:
Shaik Subhani ...Petitioner

AND

Shaik Nazeer and another ...Respondents

To,
1. Shaik Nazeer S/o. Nayab Rasool R/o: 2-377, Rachurivari Street, pamur, prakasham district.

please take notice that the above petitioners have filed the case for gran t of compensation for the injuries sustained by him, in a motor vehicle accident Thoofan vehicle bearing **No. AP-27-TX-8279**, which occurred on **13-08-2020** under the limits of **P.S. Kanigiri.**

The above case is posted to **10-04-2023** at **10-30 AM** for your appearance and counter. if you fail to appear before this Hon'ble Court on specified date and time either on person or through an advocate, else the case will be decided exparte.

(BY ORDER OF THE COURT)
K. ANAND REDDY
D. VENKAT RAMANA
Counsels for the Petitioners
FlatNO. 212, Jamuna Towers, Opp: Yashoda Hospital, Malakpet, Hyderabad- 500036.
Cell: 9848052455, 9848051707

రామలక్ష్మమ్మకు కందుల నివాళి

ప్రజాశక్తి-తర్లుపాడు

తర్లుపాడులోని భాగ్యలక్ష్మి ఫిల్లింగ్‌స్టేషన్ (పెట్రోల్ బంకు) మరియు రిలాక్స్ రెస్టారెంట్ నిర్వాహకుడు దొండపాటి లక్ష్మీ నారాయణకు మాతృవియోగం కలిగింది. ఆయన మాతృమూర్తి దొండపాటి రామలక్ష్మమ్మ(75) అనారోగ్యంతో సోమవారం మృతిచెందింది.

ఈ విషయం గురించి తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి రామలక్ష్మమ్మ మృతదేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు.

పోగొట్టుకున్న సెల్ ఫోను అందజేత

ప్రజాశక్తి-ఇంకొల్లు రూరల్

ఇంకొల్లు మండలం తాటిపర్తివారిపాలెం గ్రామానికి చెందిన హనిమోబు ఒంగోలు వెళ్లేందుకు ఇంకొల్లు బస్టాండ్‌కు వచ్చాడు. బస్సు వచ్చేసరికి తన సెల్‌ఫోనును బస్టాండ్‌లో తాను కూర్చున్న ప్రదేశంలోనే పెట్టి బస్సు ఎక్కి వెళ్లిపోయాడు. ఫోను గమనించిన కంట్రోలర్ షేక్ బాబు ఫోనును తన వద్ద ఉంచుకున్నాడు. హనిమోబు రాచపూడి వరకు వెళ్లి ఫోను చూసుకోగా లేదు. దీంతో తిరిగి ఇంకొల్లు బస్టాండ్‌కు వచ్చి కంట్రోలర్‌ను అడిగాడు. వివరాలు తీసుకొని బాధితుడికి తిరిగి అప్పగించారు. దీంతో బాధితుడు కంట్రోలర్ బాబుకు కృతజ్ఞతలు తెలిపారు. పోగొట్టుకున్న ఫోను అందించినందుకు కంట్రోలర్ బాబును చీరాల డిపో మేనేజరు శ్యామల, ఇంకొల్లు మండల ప్రయాణికుల సంఘం అధ్యక్షులు అన్నంభొట్ల మోహన్‌కృష్ణ, ప్రయాణికులు అభినందించారు.

బాధితునికి సెల్ ఫోన్ అందిస్తున్న కంట్రోలర్ బాబు

క్షుద్ర పూజ బాధితులు బైటమంజులూరు వాసులు

నిందితులపై చర్యలు తీసుకోవాలని వినతి

ప్రజాశక్తి-మార్టూరు రూరల్

చిన్నారి ఉన్న ఫోటోతో ఈ నెల 1వ తేదీన మార్టూరులో క్షుద్రపూజలు నిర్వహించిన ఘటనకు సంబంధించిన వివరాలు సోమవారం వెలుగు చూశాయి. ఈ ఘటనపై గత బుధవారం ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియాలో కథనాలు రావడంతో తీవ్ర కలకలం రేపిన సంగతి పాఠకులకు తెలిసిందే. వివరాల్లోకి వెళితే.. మార్టూరు పట్టణంలోని శ్రీ చైతన్య పాఠశాల వెనుక వైపు రామ్‌నగర్ కాలనీకి అతి సమీపంలోని వ్యవసాయ భూములలో ఓ కుటుంబానికి చెందిన భార్యాభర్తలతో పాటు, ఓ చిన్నారితో కలిసి ఉన్న ఫోటోతో పాటు బాలిక దుస్తులు ఉంచి కొబ్బరి కాయలు, నిమ్మకాయలు తదితర సామగ్రితో క్షుద్రపూజలు నిర్వహించిన సంగతి తీవ్ర సంచలనం కలిగించింది. ఫోటోలోని వ్యక్తుల ఆచూకీ కోసం ప్రయత్నించిన విలేకరులకు సోమవారం సాయంత్రం బాధితులు పూర్తి వివరాలు అందజేశారు. జె పంగులూరు మండలం బైటమంజులూరు గ్రామ ఎస్సి కాలానికి చెందిన చింతల

ఘటనా స్థలంలో పడిఉన్న సామగ్రి (ఫైల్)

పోలయ్య,అంజమ్మ దంపతుల కుమారుడైన వెంకయ్య, భార్య పేరమ్మ షుమారు పది సంవత్సరాల క్రితం ప్రాణాంతక వ్యాధితో మరణించగా వీరి ఏకైక కుమార్తె ప్రిస్కిల్లను నాయనమ్మ, తాతయ్య పోలయ్య, అంజమ్మలు తమ సంరక్షణలో ఉంచి కొండమంజులూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 8వ తరగతి చదివిస్తున్నారు. ఈ నేపథ్యంలో అద్దంకి సమీపంలోని రామాయపాలెం గ్రామంలో నివసించే ప్రిస్కిల్ల పిన్ని మేరీ కుమారి గత సంవత్సరం డిసెంబర్ నెలలో క్రిస్మస్ పండుగ సందర్భంగా నాలుగు రోజులు తన వద్ద ఉంచుకొని పంపిస్తానని ప్రిస్కిల్లని తమ గ్రామం తీసుకెళ్లింది. ఈ క్రమంలో చదువు పాడైపోతుందని మనవరాలిని తాతయ్య పోలయ్య రామయపాలెం నుంచి బైటమంజులూరు తీసుకురాగా తాను అక్కడ ఉండలేనని, తిరిగి పిన్నివాళ్ల వద్దకే వెళతానని మేరి కుమారిని పిలిపించి రామయపాలెం ప్రిస్కిల్ల వెళ్లిపోయింది. ప్రస్తుతం ప్రిస్కిల్ల చదువు, పోషణ విషయమై ఇరు కుటుంబాల మధ్య ఘర్షణ నేపథ్యంలో ప్రిస్కిల్ల బట్టలు, ఫోటోతో మార్టూరులో క్షుద్రపూజలు నిర్వహించడం పలు అనుమానాలకు తావిస్తుంది. ఈ క్రమంలో ప్రిస్కిల్ల నాయనమ్మ అంజమ్మ సోమవారం విలేఖరులతో మాట్లాడుతూ క్షుద్రపూజలలో వాడిన ఫోటో తమ ఇంటి నుంచి తీసుకెళ్లినదేనని, చిన్నారిపై దుస్తులను ఫోటోను ఉపయోగించి క్షుద్రపూజలు చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కన్నీటి పర్యంతమయ్యింది. ఈ ఘటనపై పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయనున్నట్లు తెలిపింది.

కూలీల ఆటో బోల్తా...

ఎనిమిది మందికి గాయాలు

ప్రజాశక్తి-మార్కాపురం రూరల్

ఆటో బోల్తా పడిన ప్రమాదంలో ఆరుగురు కూలీలకు గాయాలయ్యాయి. ఈ ఘటన తర్లుపాడు మండలం గోరుగుంతలపాడు వద్ద సోమవారం సాయంత్రం చోటుచేసుకుంది. అందిన వివరాల ప్రకారం.. మార్కాపురం పట్టణానికి చెందిన కూలీలు మార్కాపురం మండల పరిధిలోని మాల్యవంతునిపాడు గ్రామంలో మిర్చి కోతకు వెళ్లి పనులు ముగించుకొని ఇంటికి వస్తున్న సమయంలో కూలీలు ప్రయాణిస్తున్న ఆటో ప్రమాదవశాత్తు అదుపుతప్పి బోల్తా పడింది. ఈ సంఘటనలో ఆరుగురు మహిళా కూలీలకు గాయాలు కాగా అందులో ముగ్గురికి తీవ్ర గాయాలయ్యాయి. ప్రమాదం జరిగినప్పుడు ఆటోలో మొత్తం 12

క్షతగాత్రులను చికిత్స అందిస్తున్న వైద్యులు

మంది కూలీలు ఉన్నట్లు సమాచారం. ప్రమాదాన్ని గమనించిన స్థానికులు క్షతగాత్రులను 108 వాహనం ద్వారా మార్కాపురం ప్రభుత్వ జిల్లా వైద్యశాలకు తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు మార్కాపురం పట్టణ పోలీసులు తెలిపారు.

నివాళులర్పిస్తున్న సిపిఎం నాయకులు

కాలేషాకు పితృవియోగం

చీరాల : ఐఎల్‌టిడి ఫెడరేషన్ (సిఐటియు) నాయకులు పఠాన్ కాలేషా తండ్రి ఐఎల్‌టిడి రిటైర్డు కార్మికుడు సలీం(67) సోమవారం మృతి చెందారు. విషయం తెలుసుకున్న కంపెనీ తోటి కార్మికులు సలీం మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కంపెనీలో ఫెడరేషన్ అభివృద్ధికి కృషి చేశారని గుర్తు చేసుకున్నారు. వైసిపి ఇన్‌ఛార్జి కరణం వెంకటేష్, మున్సిపల్ ఛైర్మన్ జంజనం శ్రీనివాసరావు, మాజీ కౌన్సిలర్ మొగిలి బాబ్జి, సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యురాలు డి రమాదేవి, సిపిఎం చీరాల కార్యదర్శి ఎన్ బాబురావు, నాయకులు పి కొండయ్య, వసంతరావు, ఫెడరేషన్ నాయకులు గోసాల సుధాకర్, యోహాను, చెల్లి డేవిడ్ తదితరులు పరామర్శించారు.

రేషన్ బియ్యం పట్టివేత

ప్రజాశక్తి- వేటపాలెం

రేషన్ బియ్యం అక్రమార్కులు రెచ్చిపోతూనే ఉన్నారు. నాలుగు రోజుల క్రితం 160 రేషన్ బస్తాలు డిఎస్‌ఒ విలియమ్స్ పట్టుకొని పోలీసు స్టేషన్‌కు తరలించిన విషయం మరవకముందే చీరాల రూరల్ సిఐ 96 బస్తాలు పట్టుకొన్నారు. ఈఘటన మండల పరిధిలోని పందిళ్లపల్లి 216 జాతీయ రహదారి జంక్షన్ వద్ద సోమవారం తెల్లవారుజామున జరిగింది. అందిన సమాచారం మేరకు విశ్వసనీయ సమాచారం మేరకు సిఐ మల్లిఖార్జునరావు అనుమానిత వాహనాలను తనిఖీ చేశారు. ఆ తనిఖీల్లో మినీ ట్రక్కులో అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యాన్ని గుర్తించారు. డ్రైవర్‌ను అదుపులోకి తీసుకొని వాహనాన్ని వేటపాలెం పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. రేషన్ బియ్యం అక్రమంగా తరలిస్తున్నది ఎవరు.. ఈ బియ్యాన్ని ఎక్కడ నుంచి ఎక్కడకు తరలిస్తున్నారు. వంటి విషయాలు వెలుగుచూడాల్సి ఉంది. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపడుతున్నట్లు ఎస్‌ఐ జి సురేష్ తెలిపారు.

కారంచేడు : మండలంలోని స్వర్ణ గ్రామంలో ఉన్న రైస్ మిల్లులో అక్రమంగా నిల్వ ఉంచిన 605 బస్తాల రేషన్ బియ్యాన్ని సోమవారం నాడు విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు పట్టుకున్నారు. కారంచేడు మండలం స్వర్ణ గ్రామంలోని వెంకటేశ్వర రైస్ మిల్‌లో

చీరాలలో అధికారులు పట్టుకుకున్న రేషన్ బియ్యం

అర్ధరాత్రి విజిలెన్స్ అధికారులు తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో పిడిఎఫ్ బియ్యం 605 బస్తాలు పట్టుబడ్డాయి. కారంచేడు మండలం స్వర్ణ గ్రామంలో సోమవారం తెల్లవారుజామున ఒంగోలు విజిలెన్స్ అధికారులకు అందిన సమాచారం మేరకు కృష్ణ కాలవ కట్ట దగ్గర ఉన్న తిరుమలశెట్టి పణి రైస్ మిల్లులో దాడులను నిర్వహించగా పిడిఎస్ బియ్యం లోడ్‌తో ఉన్న రెండు మినీ లారీలను, రైస్ మిల్లులో రాశిగా ఉన్న పిడిఎస్ బియ్యాన్ని పట్టుకుని గుంటూరు విజిలెన్స్ అధికారులకు అప్పగించారు. సోమవారం సాయంత్రం వరకు రాశిగా ఉన్న బియ్యం మొత్తం 535 బస్తాలు, రెండు మినీ లారీల్లో ఉన్న 70 బస్తాలు మొత్తం కలిపి 605 బస్తాలు లెక్కకు వచ్చాయని గుంటూరు విజిలెన్స్ సిఐ శ్రీహరి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గుంటూరు విజిలెన్స్ తహశీల్దారు నాగమల్లేశ్వరరావు డిటిఒ శరత్, విజిలెన్స్ కానిస్టేబుల్ సిబ్బంది పాల్గొనారు.

చీరాల : రేషన్ షాపుపై తహశీల్దారు ప్రభాకర్‌రావు సోమవారం తనిఖీలు నిర్వహించారు. 4వ నంబర్ షాపులో 84 బస్తాల అక్రమ బియ్యం బస్తాలు ఉన్నట్లు గుర్తించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ ప్రభాకర్‌రావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా పేద ప్రజలకు రేషన్ బియ్యం అందిస్తుంటే కొంతమంది దళారులు వాటిని పక్కదోవ పట్టిస్తూ సొమ్ము చేసుకుంటున్నారని అన్నారు. తనకు వచ్చిన సమాచారం మేరకు సిఎస్ డిటి, విఆర్‌ఒ సమక్షంలో శాంతినగర్‌లోనే షాప్ నెంబర్ 4లో తనిఖీలు నిర్వహించామని పేర్కొన్నారు. బియ్యానికి సంబంధించి రికార్డులను పరిశీలించగా స్టాకులో 84 బస్తాలు అదనంగా ఉన్నట్లు గుర్తించామన్నారు. షాపు నిర్వాహకుడు ప్రభాకర్‌పై 6ఎ కేసు నమోదు చేసి అక్రమంగా నిల్వ ఉంచిన 84 బస్తాలను స్వాధీనం చేసుకున్నామన్నారు. ప్రజా పంపిణీ బియ్యాన్ని పేదల అందించకుండా అక్రమంగా నిల్వ చేసి రవాణా చేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.

యువతిని మోసగించిన వ్యక్తిపై కేసు నమోదు

ప్రజాశక్తి-చీరాల

యువతిని పెళ్లి చేసుకుంటానని మాయమాటలు చెప్పి పలుమార్లు తనను లోబరుచుకొని మోసం చేసిన వ్యక్తిపై ఈపూరుపాలెం ఎస్ఐ పెనుమాల జనార్దన్ కేసు నమోదు చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మండల పరిధిలోని ఈపూరుపాలేనికి చెందిన యువతికి నిజాంపట్నం మండలం క్రోమోలు గ్రామానికి చెందిన యువకుడితో పరిచయం ఏర్పడింది. ఈ క్రమంలో అతను పలుమార్లు మాయమాటలు చెప్పి ఆమెను తనను లోబర్చుకున్నాడని తెలిపారు. ఈ తరుణంలోనే రెండుసార్లు అబార్షన్ కూడా చేయించాడని అన్నారు. దీంతో ఆమె న్యాయం చేయాలని పలుమార్లు అతని సోదరుడు మరియు తల్లిదండ్రులను వేడుకున్నప్పటికీ వారు కూడా కాలయాపన చేస్తుండటంతో చేసేదిలేక బాధితురాలు ఈపూరుపాలెం పోలీసులను ఆశ్రయించింది. దీంతో ఆమె ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి ఆమెను వైద్య పరీక్షలకు తరలించారు.

చెట్టును ఢీకొట్టిన కారు డ్రైవర్‌కు గాయాలు

ప్రజాశక్తి-చీరాల

కారు అదుపు తప్పి చెట్టును ఢీకొట్టడంతో డ్రైవర్‌కు గాయాలయిన సంఘటన సోమవారం ఉదయం మండల పరిధిలోని వాడరేవు రోడ్డులో చోటుచేసుకుంది. అందిన వివరాల ప్రకారం.. నంద్యాలకు చెందిన రమేష్ కొంతమంది మిత్రులతో వాడరేవుకు వస్తుండగా వాకావారిపాలెం సమీపానికి రాగానే కారు అదుపుతప్పి చెట్టును ఢీకొంది. ఈ ప్రమాదంలో రమేష్‌కు మాత్రమే గాయాలయ్యాయి. దీంతో సహచరులు క్షతగాత్రుడిని ప్రయివేట్ వాహనం ద్వారా చీరాల ఏరియా వైద్యశాలకు తరలించి చికిత్స అందించారు.

చెట్టును ఢీకొని టిప్పర్ బోల్తా

ప్రజాశక్తి-బాపట్ల రూరల్

పొన్నూరు నుంచి బాపట్ల వైపు వస్తున్న టిప్పర్ లారీ చుండూరుపల్లి ఈతేరు గ్రామాల మధ్యలో చెట్టును ఢీకొట్టి బోల్తా పడిన సంఘటన ఆదివారం రాత్రి జరిగింది. స్థానికుల వివరాల ప్రకారం.. చేబ్రోలు నుంచి గుడిపూడి గ్రామానికి గ్రావెల్ లోడుతో వెళుతున్న లారీ చెట్టుకు ఢీకొట్టగా లారీలో ఉన్న డ్రైవర్‌కు గాయాలయ్యాయి. క్షతగాత్రుడిని చికిత్స నిమిత్తం గుంటూరు ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు.

గంజాయి విక్రేతలు అరెస్టు

ప్రజాశక్తి-కర్లపాలెం

కర్లపాలెంలో గంజాయి విక్రయిస్తున్న ఇద్దరిని అరెస్టు చేసి కోర్టుకు హాజరు పరిచామని కర్లపాలెం ఎస్ఐ శివయ్య సోమవారం విలేకరులకు తెలిపారు. బాపట్ల మండలం వెదుళ్లపల్లి నుంచి రహస్యంగా గంజాయిని తెచ్చి కర్లపాలెం పరిసరాల్లో విక్రయిస్తున్న వారిని అదుపులోకి తీసుకొని వారివద్ద నుంచి 4వందల గ్రాములు గంజాయిని స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసి కోర్టుకు హాజరు పరిచామని ఎస్ఐ తెలిపారు.

ఉరేసుకొని వ్యక్తి ఆత్మహత్య

ప్రజాశక్తి-టంగుటూరు

అనారోగ్యం సమస్యలతో ఓ వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న సంఘటన సోమవారం జరిగింది. మండలంలోని వల్లూరు గ్రామం పాత మద్యం దుకాణం వెనుక భాగాన ఉన్న చెరువు కట్టపైన ఉన్న చెట్టుకు ఉరివేసుకున్నాడు. సమాచారం తెలుసుకున్న టంగుటూరు ఎస్ఐ షేక్ ఖాదర్ బాషా సంఘటన స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పరిశీలించారు. టంగుటూరు పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. జరుగుమల్లి మండలం నర్సింగోలు గ్రామానికి చెందిన మల్లెబోయిన వెంకటస్వామి(53) ఆత్మహత్యకు పాల్పడినట్లు పోలీసులు తెలిపారు. ఆత్మహత్య వివరాలను టంగుటూరు పోలీసులు వెంకటస్వామి కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఒంగోలు ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. టంగుటూరు ఎస్ఐ షేక్ ఖాదర్ బాషా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

19న మ్యాచ్‌లో ప్రకాశం క్రికెట్ సభ్యులు

వెంకటాద్రిరెడ్డి, రామకృష్ణారెడ్డి

ప్రజాశక్తి-ఒంగోలు

ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 19వ తేదీన విశాఖపట్నంలో ఆస్ట్రేలియా భారత్ మధ్య జరిగే వన్డే క్రికెట్ మ్యాచ్‌కు చీఫ్ సెక్యూరిటీ ట్రాఫిక్ కమిటీలో ప్రకాశం జిల్లా క్రికెట్ సభ్యులు ఎం వెంకటాద్రిరెడ్డి, ఫుడ్ మరియు హైజెనిక్ కమిటీలో ఎం రామకృష్ణారెడ్డి నిర్వహణ బాధ్యతలు చేపడతారని ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ సెక్రటరీ గోపినాథరెడ్డి తెలిపారు. ప్రకాశం జిల్లా నుంచి ఇండియా ఆస్ట్రేలియా మ్యాచ్‌కు బాధ్యత నిర్వహణకు ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ సెక్రటరీ అందించిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటామని వారు తెలిపారు.

మాట్లాడుతున్న ఐద్వా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డి రమాదేవి

మహిళల పాత్ర కీలకం: ఐద్వా

ప్రజాశక్తి-ఇంకొల్లు రూరల్: సమాజంలో మహిళల పాత్ర కీలకంగా మారిందని, అన్ని రంగాల్లో మహిళలు తమ వంతు పాత్ర పోషిస్తున్నారని ఐద్వా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డి రమాదేవి కొనియాడారు. ప్రపంచ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని ఇంకొల్లులో జరిగిన సమావేశంలో ఆమె ముఖ్య అతిథిగా మాట్లాడారు. సమాజంలో స్త్రీలు ఎదుర్కొంటున్న సమస్యలు, ఉద్యోగాల్లో చేస్తున్న పలు సేవలను గురించి ఈ సందర్భంగా మాట్లాడారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మహిళల కోసం మరిన్ని చట్టాలు తీసుకువచ్చి వారిని కాపాడాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని అన్నారు. సమావేశంలో సిఐటియు నాయకులు ప్రతాప్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

అల్పాహారం అందజేస్తున్న దృశ్యం

స్పందన అర్జీదారులకు అల్పాహారం

ప్రజాశక్తి-బాపట్ల: స్పందనలో అర్జీలు అందజేసేందుకు బాపట్ల జిల్లా కలెక్టర్ కార్యాలయానికి వచ్చే అర్జీదారులకు తమవంతు సహాయంగా అల్పాహారం, మంచినీరు అందిస్తున్నట్లు బాపట్ల మండలం ఆసోదివారిపాలెం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయిని యాతం సౌజన్య తెలిపారు. సోమవారం ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ సౌజన్యంతో బాపట్ల కలెక్టరేట్ వద్ద 200 మంది అర్జీదారులకు అల్పాహారం, మంచినీరు సౌజన్య సహకారంతో అందించారు. నడవలేని అర్జీదారులకు సౌకర్యంగా ఉండేందుకు రెండు చక్రాల కుర్చీలు సౌజన్య బహూకరించారు. అర్జీలు రాసేందుకు రెడ్‌క్రాస్ కార్యకర్తలు సహకరించారని సౌజన్య తెలిపారు.

గురుకులంలో ప్రవేశానికి దరఖాస్తుల ఆహ్వానం

ప్రజాశక్తి-బాపట్ల రూరల్: రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న గురుకుల విద్యాలయాల్లో 2023-24 విద్యా సంవత్సరానికి 5వ తరగతి ఇంగ్లీషు మీడియం, ఇంటర్ ఫస్ట్ ఇయర్ విద్యార్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు చుండూరు గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ కూరపాటి రమేష్‌బాబు తెలిపారు. అర్హులైన అభ్యర్థులు ఈ నెల 24వ తేదీ వరకు దరఖాస్తు చేసుకో వచ్చని అన్నారు. ప్రవేశ పరీక్ష ద్వారా విద్యార్థుల ఎంపిక జరుగుతుందని పేర్కొన్నారు. ఈ యేడాది ఏప్రిల్ 23న 5వ తరగతి ప్రవేశ పరీక్షలు ఉదయం 10 నుంచి 12 గంటల వరకు, ఇంటర్మీడియట్ పరీక్ష మధ్యాహ్నం 2 నుంచి సాయంత్రం 4.30 వరకు నిర్వహిస్తారని తెలిపారు. వివరాలకు 7904550073 నెంబరులో సంప్రదించాలని కోరారు.

మాండూస్ తుపాను బాధిత రైతులకు..

అరకొరగా నష్టపరిహారం

బాపట్ల జిల్లాలో 32,647 మంది రైతులకు రూ 26.58 కోట్ల పరిహారం ● పంటల నష్టం 75 వేల ఎకరాల్లో.. నష్ట పరిహారం అందింది మాత్రం 45 వేల ఎకరాలకు

దెబ్బతిన్న వరి పైరును పరిశీలిస్తున్న మంత్రి మేరుగ నాగార్జున (ఫైల్), పైరును పరిశీలిస్తున్న కలెక్టర్ విజయకృష్ణన్, అధికారులు (ఫైల్)

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

గతేడాది డిసెంబరులో మాండస్ తుఫాను ప్రభావంతో కురిసిన భారీ వర్షాల కారణంగా వరి పంట సాగు చేసిన రైతులు తీవ్రంగా నష్టపోయారు. బాపట్ల జిల్లాలోని రేపల్లె, వేమూరు, బాపట్ల నియోజక వర్గాల పరిధిలో వ్యవసాయ శాఖ అధికారులు ప్రాథమిక అంచనాల ప్రకారం జిల్లాలో 75 వేల ఎకరాల్లో వరి పైరుకు నష్టం వాటిల్లింది. ఉన్నతాధికారుల నుంచి వచ్చిన ఆదేశాల మేరకు మరోసారి సర్వే నిర్వహించిన అధికారులు పంట నష్టాన్ని 47 వేల ఎకరాలకు పరిమితం చేశారు. ప్రభుత్వం జిల్లాలో 32,647 మంది రైతులకు సంబంధించి 17,944 హెక్టార్లలోని పంటలకు రూ.26.58 కోట్ల నష్ట పరిహారం ప్రకటించింది. దీంతో సుమారు 30 వేల ఎకరాల్లో పంట నష్టపోయిన రైతుల పేర్లు పరిహారం జాబితాలో లేకుండా పోయాయి. ఉద్యానవన పంటలకు సంబంధించి కొరిశపాడు, జె. పంగులూరు మండలాల్లో మిరప, కూరగాయలకు 17 గ్రామాల పరిధిలో 1,702 మంది రైతులకు 862 హెక్టార్లలో పంటనష్టం వాటిల్లినట్లు తేల్చారు. ఆ పంటలకు రూ.1.29 కోట్ల నష్ట పరిహారం ఇస్తున్నట్లు ప్రకటించారు. అయితే 33 శాతం పైగా నష్టం వాటిల్లి రైతులకే పరిహారం ఇచ్చారు.

మాండూస్ తుఫానుకు ముందు 30 వేల ఎకరాల్లో వరిపంట కోసి ఓదెలపై ఉంచారు. కొద్ది మంది రైతులు పొలాల్లో కుప్పలు వేసుకున్నారు. తుఫాన్ ప్రభావంతో కురిసిన వర్షాలకు ఓదెలపై ఉన్న పంట అంతా నీట మునిగింది. ఓదెలు నీటిపై తేలాడాయి. అదే విధంగా మరో 45 వేల ఎకరాల్లో కోతకు వచ్చిన వరి పంట వర్షానికి నేలకొరిగింది. దీంతో జిల్లాలో మొత్తం 75 వేల ఎకరాల్లో పంట నీట మునిగింది. అయితే ప్రాథమిక పంటనష్టం అంచనాలకు తుది నివేదిక మధ్య చాలా వత్యాసం వచ్చింది. నష్టం అంచనాల్లో అధికారులు భారీగా కోత పెట్టారు. వర్షానికి నేలకొరిగిన పంటను నిబంధనలు సాకుగా చూపించి నమోదు చేయలేదని రైతులు అప్పట్లోనే ఆరోపించారు. పొగాకు, మిర్చి, మినుము పంటలు ఉరకెత్తలేదన్నట్లుగా నివేదికలు ఇచ్చారు. ఈ క్రాప్ నమోదు చేయలేదని కొంత పంట లెక్కలోకి రాలేదు. ఒక్కొక్క రైతుకు మూడున్నర ఎకరాల వరకే పంటనష్టం వస్తుందని సీలింగ్ పెట్టారు. దీంతో ఒక్కొక్క రైతుకు ఎకరాకు రూ.20 వేల నుంచి రూ.30 వేల వరకూ నష్టం వాటిల్లింది. ఇన్‌పుట్ సబ్సిడీ నష్ట పరిహారం ఎకరాకు రూ.5 వేలు మాత్రమే వచ్చింది. ప్రభుత్వం తడిచిన ధాన్యం కొనుగోలు చేస్తామని ప్రకటించింది. అయితే కొనుగోలు చేయలేదు. దీంతో రైతులు ప్రైవేట్ వ్యాపారులకు తక్కువ ధరకు ధాన్యం అమ్మి నష్టపోయారు. వరి, పొగాకు, మిరప, మినుము ఇతర వాణిజ్య పంటలు భారీవర్షాల కారణంగా భారీగా నష్టం వాటిల్లింది. దిక్కుతోచని స్థితిలో తమకు ఈక్రాప్ నమోదుతో సంబంధం లేకుండా నష్ట పరిహారం చెల్లించాలని రైతులు కోరుతున్నారు.

స్త్రీల ఆరోగ్యమే దేశానికి రక్ష: డిఎంహెచ్‌ఒ

బాపట్లలో ర్యాలీ ప్రారంభిస్తున్న డిఎంఅండ్‌హెచ్‌ఒ విజయమ్మ, అద్దంకిలో మాట్లాడుతున్న రోటరీ క్లబ్ ఆఫ్ సింగరకొండ మాజీ అధ్యక్షులు నర్రా శ్రీలక్ష్మి

ప్రజాశక్తి-బాపట్ల

'స్త్రీల ఆరోగ్యమే దేశానికి రక్ష' అని బాపట్ల జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి ఎస్ విజయమ్మ అన్నారు. ఈ నెల 8 అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా సోమ వారం 'మహిళల ఆరోగ్యంతోనే శక్తివంతమైన భారతావని' అనే నినాదంతో బాపట్ల పట్టణంలో ఏవివి హైస్కూల్ విద్యార్థుల సైకిల్ ర్యాలీని ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా విజయమ్మ మాట్లాడుతూ స్త్రీలు తమ ఆరోగ్యం పట్ల మరింత శ్రద్ధ వహించి దేశ ఆరోగ్య సంరక్షణకు సహక రించాలని సూచించారు. మారుతున్న కాలానికి అనుగుణంగా మహిళలు ఆరోగ్య సూత్రాలు పాటించాలని అన్నారు. ఆహారం పట్ల మహిళలు చైతన్యవంతం అయితేనే కుటుంబమంతా సంపూర్ణ ఆరోగ్యంతో వెలుగొందుతారని అన్నారు. సంపూర్ణ సమాజ ఆరోగ్యం మహిళలతోనే సాధ్యమని ఆమె పేర్కొన్నారు. కార్యక్రమంలో టీ వెంకటేశ్వర్లు, డిఐఒ సౌజన్య, హెల్త్ ఎడ్యుకేటర్లు ఇస్మాయిల్, లక్ష్మి, సుధారాణి, అర్బన్ వైద్యాధికారులు, హెల్త్ ఎడ్యుకేటర్లు, హెచ్‌వి ఆరోగ్య కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు, పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

అద్దంకి: అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని సింగరకొండ కట్ట రామకోటేశ్వరరావు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా రోటరీ క్లబ్ సింగరకొండ మాజీ అధ్యక్షులు నర్రా శ్రీలక్ష్మి ముఖ్య అతిథిగా మాట్లాడారు. మహిళలు అన్ని రంగాలలో పురుషులతో సమానంగా రాణిస్తున్నారని పేర్కొన్నారు. విద్య, మూఢనమ్మకాలు వంటి సమస్యలను రూపుమాపుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. మహిళలను గౌరవించడం ద్వారా సమాజంలో వారు పలు అవకాశాలను అందిపుచ్చుకోవడానికి మార్గం సుగమం అవుతుందని కళాశాల ప్రిన్సిపాల్ వి మోహన్‌రావు అన్నారు. మహిళలు వివక్ష లేని సమాజాన్ని చూడాలని, మహిళా సాధికారిక విభాగం కన్వీనర్ డాక్టర్ హేమలత అన్నారు. ఈ సందర్భంగా మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జాతీయ సేవా విభాగం అధికారిని డాక్టర్ సి అనిత, ఆంగ్ల అధ్యాపకురాలు ఎన్ షర్మిలారాణి, ఐక్యు ఏసి కోఆర్డినేటర్ ఎన్‌వి రమణ తదితరులు ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో జాతీయ సేవా పథకం అధికారి డాక్టర్ కె ప్రభుదాస్, డి రాజశేఖర్ సమన్వయం చేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు పాల్గొన్నారు.

పర్చూరు: బాలబాలికలందరూ 14 సంవత్సరాల వరకు ప్రభుత్వం కల్పించే ఉచిత విద్య అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ప్యానల్ అడ్వకేట్ రావి రమేష్ సూచించారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని 4వ తేదీ నుంచి 11వ తేదీ వరకు జరుగుతున్న న్యాయవిజ్ఞాన సదస్సుల్లో భాగంగా పర్చూరు వైఆర్ హైస్కూలులో జరిగిన న్యాయ విజ్ఞాన సదస్సులో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ మనోవర్తి, ఆస్తి హక్కు, బాల్యవివాహాలను నిరోధించటం, మైనార్టీ తీరిన తర్వాత వివాహం చేయాలనే చట్టాలు మహిళలకు ప్రత్యేకంగా ఉన్నాయన్నారు. స్త్రీలు విద్యావంతులైతే కుటుంబం అభివృద్ధి చెందుతుందని, తద్వారా దేశం పురోభివృద్ధి సాధిస్తుందని గుర్తు చేశారు. కష్టపడి ఇష్టంతో చదువుకొని విద్యార్థినులంతా మంచి ఉద్యోగాలు సాధించి, ఉన్నతాశయాలను సాధించాలని కోరారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఈదర రాజశేఖర్, ఉపాధ్యాయులు, విద్యార్థినులు పాల్గొన్నారు.

సంతనూతలపాడు రూరల్: స్త్రీ పురుష సమానత్వం కోసం మహిళా లోకం ఉద్యమించాలని పిఒడబ్ల్యు జిల్లా అధ్యక్షురాలు ఎస్ భారతి పిలుపునిచ్చారు. మార్చి 8న అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని మండలంలోని మద్దులూరులో సోమవారం వాల్ పోస్టర్లు ఆమె ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నేడు సమాజంలో అన్ని రంగాల్లో ప్రధాన భూమిక పోషిస్తున్న స్త్రీలు నేటికీ రెండో తరగతి పౌరులుగానే పరిగణించబడుతున్నారని ఆమె అన్నారు. స్త్రీ పురుష వివక్షత లేని సమాజం కోసం మహిళలంతా పోరాడాలని ఆమె పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పిఒడబ్ల్యు జిల్లా సహాయ కార్యదర్శి వై సుశీల, నాయకులు శ్రీదేవి, మాధవి, సౌజన్య, నాగమ్మ తదితరులు పాల్గొన్నారు.

సృజనాత్మకతకు సైన్స్ ఎక్స్‌పోలు దోహదం

ప్రజాశక్తి-బాపట్ల రూరల్

విద్యార్థుల్లో సృజనాత్మకతను పెంచేందుకు సైన్స్‌ఎక్స్‌పోలు దోహదపడతాయని విజేఆర్ఎం కళాశాల డైరెక్టర్ అంబటి గిరిధర్ అన్నారు. జాతీయ సైన్స్‌డేను పురస్కరించుకొని సోమవారం బాపట్ల జెమ్స్ హైస్కూల్లో నిర్వహించిన సైన్స్ ఎక్స్‌పో కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా మాట్లాడారు. ఈ సందర్భంగా విద్యార్థులు తయారు చేసిన పలు ప్రాజెక్టులను ఆయన పరిశీలించారు. హైస్కూల్ దశ నుంచే సృజనాత్మకంగా ఆలోచించే అలవాటు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వీజేఆర్ఎం కళాశాల ఫిజిక్స్ విభాగాధిపతి సీఎస్ఆర్, కెమిస్ట్రీ విభాగాధిపతి ఎస్‌వీఆర్ ప్రిన్సిపాల్ శివప్రసాద్, జెమ్స్ హైస్కూల్ డైరెక్టర్ అండ్ ప్రిన్సిపాల్ ఆదెళ్ల విజయ్‌కుమార్ విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

పిడిఎఫ్ ఎమ్మెల్సీ అభ్యర్థులను గెలిపించాలి

ప్రజాశక్తి-మార్కాపురం

తూర్పు రాయలసీమ నియోజకవర్గ పట్టభద్రులు, ఉపాధ్యాయులు, ఉద్యోగులు, మేధావులు, విద్యావంతులు ఎమ్మెల్సీ ఎన్నికల్లో విజ్ఞతగా ఆలోచించి ప్రజల పక్షాన నిలిచే అభ్యర్థులను గెలిపించాలని, తద్వారా పెద్దల సభ గౌరవాన్ని నిలబెట్టాలని విద్యాశాఖ విశ్రాంత ఆర్‌జెడి టి.గోపాల్‌రెడ్డి విజ్ఞప్తి చేశారు. పెద్దల సభకు అర్హత కలిగిన పట్టభద్రుల నియోజకవర్గ అభ్యర్థి మీగడ వెంకటేశ్వరరెడ్డి, ఉపాధ్యాయ నియోజకవర్గ అభ్యర్థి పి.బాబురెడ్డిని గెలిపించుకోవాలని ఆయన సూచించారు. పిడిఎఫ్ తరపున పోటీ చేస్తున్న మీగడ వెంకటేశ్వరరెడ్డి, పి.బాబురెడ్డి గెలుపు అన్ని వర్గాల ప్రజలకు ప్రయోజనం కలిగిస్తుందన్నారు. స్థానిక ప్రెస్‌క్లబ్‌లో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో విశ్రాంత ఆర్‌జెడి గోపాల్‌రెడ్డి, విశ్రాంత డిప్యూటీ కలెక్టర్ పి.పేరయ్య, విశ్రాంత జడ్‌పి సిఇఒ జి.శేషయ్య, విశ్రాంత ప్రధానోపాధ్యాయుడు యేర్వ సత్యనారాయణరెడ్డి, జెవివి జిల్లా ప్రధాన కార్యదర్శి సిహెచ్. జయప్రకాష్ మాట్లాడారు. ఎమ్మెల్సీ ఎన్నికలు రాజకీయ పార్టీలకు అతీతంగా జరగాలన్నారు. కొన్ని పార్టీలు ఎమ్మెల్సీ ఎన్నికలకు రాజకీయ రంగుపులమడం సరికాదన్నారు. పెద్దల సభకు మేధావులను మాత్రమే పంపాలన్నారు. ప్రజల తరపున పోరాడే వ్యక్తులు అవసరమన్నారు. ప్రకాశం జిల్లా వెనుకబాటులో ఉందన్నారు. పిడిఎఫ్ ఈ దఫా వెనుకబడిన ప్రకాశం జిల్లా నుంచి పట్టభద్రుల అభ్యర్థిగా మీగడ వెంకటేశ్వరరెడ్డిని నిలబెట్టడం హర్షనీయమన్నారు. ప్రకాశం జిల్లా సమస్యలు పెద్దల సభలో వినిపించేందుకు ఓటర్లు అవకాశం కల్పించాలని కోరారు. ఉద్యమ నాయకుడు మీగడ అని కొనియాడారు. ఆదర్శ ఉపాధ్యాయుడుగా కొనసాగారన్నారు. సమస్యలపై పోరాడే మనస్తత్వ పిడిఎఫ్ అభ్యర్థులదేనని గట్టిగా చెప్పారు. ఇప్పటి వరకు శాసన మండలిలో పిడిఎఫ్ తరపున ఎన్నికైన ఎమ్మెల్సీలంతా ఆదర్శంగా పని చేశారన్నారు. నిస్వార్థంగా పనిచేసే మీగడ వెంకటేశ్వరరెడ్డితో పాటు బాబురెడ్డిని గెలిపించుకోవాల్సిన అవసరం ఓటర్లపై ఉందన్నారు. ప్రశ్నించే వ్యక్తులకు మనం అంతా అండగా నిలబడాలన్నారు. పశ్చిమ ప్రకాశంలోని మార్కాపురం జిల్లా కేంద్రానికి అర్హత ఉందన్నారు. ప్రభుత్వం మాత్రం పట్టించుకోలేదన్నారు. ఈ ప్రాంతంలో వెలిగొండ ప్రాజెక్టు ఎప్పుడో పూర్తి చేయాల్సిందన్నారు. వెలిగొండ ప్రాజెక్టు త్వరగా పూర్తి చేయాలని ప్రస్తుత పిడిఎఫ్ ఎమ్మెల్సీలుగా విఠపు బాలసుబ్రమణ్యం, యండపల్లి శ్రీనివాసరెడ్డి పలుమార్లు ప్రభుత్వాన్ని శాసనమండలిలో కోరినట్లు తెలిపారు. ప్రజా సమస్యలు వినిపించడంలో పిడిఎఫ్ ఎమ్మెల్సీలు ఆదర్శంగా నిలిచారన్నారు. ఈ నెల 13న జరగనున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో పట్టభద్రుల అభ్యర్థి మీగడ వెంకటేశ్వరరెడ్డి, ఉపాధ్యాయ అభ్యర్థి పి.బాబురెడ్డిని మొదటి ప్రాధాన్య ఓటుతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో ఏపి రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు గాలి వెంకటరామిరెడ్డి, మాజీ కౌన్సిలర్ జవ్వాజి రాజు, ప్రజా సంఘాల నాయకుడు కట్టా సుబ్బారావు పాల్గొన్నారు.

మార్కాపురంలో మాట్లాడుతున్న విశ్రాంత ఆర్‌జెడి గోపాల్‌రెడ్డి

పంగులూరులో ప్రచారం నిర్వహిస్తున్న నాయకులు

చీమకుర్తి : వ్యవస్థలో మార్పు పిడిఎఫ్ అభ్యర్థుల గెలుపుతోనే సాధ్యమని పలువురు మేధావులు పేర్కొన్నారు. స్థానిక ఎస్‌కెఆర్ బధిరుల పాఠశాలలో సోమవారం సమావేశం నిర్వహించారు. సమావేశానికి ఎన్. హరిప్రసాదరావు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా జెవివి జిల్లా గౌరవాధ్యక్షుడు డాక్టర్ బి. జవహర్ మాట్లాడుతూ శాసనమండలి మేధావుల సభ అన్నారు.అలాంటి సభలో రాజకీయాలకు అతీతంగా నిజాయితీగా, నిర్భయంగా, సమర్థతతో పనిచేసే పిడిఎఫ్ గ్రాడ్యుయేట్ అభ్యర్థి మీగడ వెంకటేశ్వరరెడ్డి, ఉపాధ్యాయ అభ్యర్థి పి.బాబురెడ్డిని గెలిపించాలన్నారు. విద్యాశాఖ విశ్రాంత జాయింట్ డైరెక్టర్ టి. గోపాలరెడ్డి మాట్లాడుతూ ఎమ్మెల్సీ ఎన్నికల్లో రాజకీయాలకు అతీతంగా పోరాడే వారిని శాసన మండలికి పంపాలన్నారు. అందరికీ విద్య,వైద్యం అందాల్సి ఉందన్నారు. మండలిలో శాస్త్రీయబద్ధంగా మాట్లాడి ప్రజాసమస్యలపై ప్రజావాణిని వినిపంచే పిడిఎఫ్ అభ్యర్థులకు అందరూ మద్దతు పలకాలన్నారు. విశ్రాంత డిప్యూటీ కలెక్టర్ పి. పేరయ్య మాట్లాడుతూ పిడిఎఫ్ అభ్యర్థులు సామాన్య అభ్యర్థులు కాదని,ప్రజాసమస్యలను ప్రస్తుతం చేసే పోరాటయోధులని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జెవివి జిల్లా కార్యదర్శి సిహెచ్. జయప్రకాష్, జెవివి డివిజన్ నాయకులు నల్లూరి వెంకటేశ్వరరావు, విశ్రాంత ఉపాధ్యాయుడు దోమల పుల్లయ్య పాల్గొన్నారు.

పంగులూరు : ఎమ్మెల్యే ఎన్నికల్లో పిడిఎఫ్ అభ్యర్థిని గెలిపించాలని రైతు సంఘం బాపట్ల జిల్లా కార్యదర్శి తలపనేని రామారావు ,కౌలు రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు రాయిని వినోద్ బాబు, వినోద్‌బాబు కోరారు. పిడిఎఫ్ అభ్యర్థిని గెలిపించాలని కోరుతూ పంగులూరు ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పట్టభద్రుల నియోజక వర్గ అభ్యర్థి మీగడ వెంకటేశ్వర్ రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. శాసన మండలిలో ఉద్యోగులు, నిరుద్యోగులు, యువకులు, పెన్షనర్లు రైతు, కూలీ ,కార్మికుల ,పక్షాన మాట్లాడేది పిడిఎఫ్ ఎమ్మెల్సీలేనని తెలిపారు. ఈ సందర్భంగా గ్రామంలోని పట్టభద్రుల ఓటర్లకు కరపత్రాలు పంపిణీ చేశారు.

ముండ్లమూరు : ఎమ్మెల్సీ ఎన్నికల్లో పిడిఎఫ్ అభ్యర్థులను గెలిపించాలని తూర్పుగోదావరి జిల్లా ఎమ్మెల్సీ ఐ. వెంకటేశ్వరరావు తెలిపారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో పిడిఎఫ్ పట్టభద్రుల నియోజక వర్గ అభ్యర్థి మీగడ వెంకటేశ్వరరెడ్డి, ఉపాధ్యాయ నియోజక వర్గ అభ్యర్థి పి.బాబురెడ్డిని గెలిపించాలని కోరుతూ ప్రజాసంఘాల ఆధ్వర్యంలో సోమవారం ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ శాసన మండలిలో ప్రజా గొంతుక వినిపించే పిడిఎఫ్ అభ్యర్థులను ఎమ్మెల్సీ ఎన్నికల్లో గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఓబుల కోటేశ్వరరావు, శ్రీనివాసరావు, బోడపాటి హనుమంతరావు, తిరుపతిరెడ్డి, పాల్గొన్నారు.

టంగుటూరు : ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక, కర్షక, కాంట్రాక్టు ఉద్యోగుల సమస్యలపై శాసనమండలిలో మాట్లాడగలిగే ప్రజా గొంతుక పిడిఎఫ్ అభ్యర్థులను గెలిపించుకోవాలని కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు వేశపోగు మోజెస్ కోరారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో పిడిఎఫ్ అభ్యర్థులను గెలిపించాలని కోరుతూ మండల పరిధిలోని మర్లపాడు ప్రజాసంఘాల నాయకులు సోమవారం ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు ఇంటింటికీ తిరిగి కరపత్రాలను పంచి పిడిఎఫ్ అభ్యర్థులను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ప్రజా సంఘాలు బలపరిచే తూర్పు రాయలసీమ పట్టభద్రుల నియోజకవర్గ పిడిఎఫ్ అభ్యర్థి మీగడ వెంకటేశ్వర రెడ్డి, ఉపాధ్యాయ నియోజకవర్గ పిడిఎఫ్ అభ్యర్థి పోక్కిరెడ్డి బాబురెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కౌలు రైతు సంఘం మండల అధ్యక్షుడు ఎస్.కె.మీరాస్, నాయకులు కె.రమేష్ పాల్గొన్నారు.

ఒంగోలు కలెక్టరేట్ : ఎమ్మెల్సీ ఎన్నికల్లో పిడిఎఫ్ అభ్యర్థి మీగడ వెంకటేశ్వర రెడ్డి విజయానికి కృషి చేయాలని ఐద్వా జిల్లా కార్యదర్శి కంకణాల రమాదేవి పిలుపునిచ్చారు. ఒంగోలు నగరంలోని వివిధ ప్రాంతాల్లో పట్టభద్రుల ఓటర్లను కలిసి పిడిఎఫ్ అభ్యర్థిని గెలిపించుకోవాల్సిన ప్రాధాన్యతను వివరించారు. ఈ సందర్భంగా రమాదేవి మాట్లాడుతూ శాసనమండలిలో ప్రజల తరపున మాట్లాడేవారు పిడిఎఫ్ అభ్యర్థులేనని, ఉద్యోగ కార్మిక వర్గాల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాడుతున్న వారి విజయం కోసం కార్యకర్తలంతా కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఐద్వా నగర కార్యదర్శి గంగవరపు ఆదిలక్ష్మి నగర నాయకురాలు కళ్యాణి, కె.రాజేశ్వరి, ఎస్.ఇంద్ర జ్యోతి, కె.ఉద్యమ తదితరులు పాల్గొన్నారు.

చీమకుర్తిలో సంఘీభావం తెలుపుతున్న నాయకులు

ఒంగోలులో ప్రచారం నిర్వహిస్తున్న ఐద్వా నాయకులు

చిన్నారిని ఆశీర్వదిస్తున్న బూచేపల్లి వెంకాయమ్మ

చిన్నారికి బూచేపల్లి ఆశీర్వాదం

ప్రజాశక్తి-దర్శి

దర్శి మండలం బండివెలిగండ్ల పంచాయతీ పరిధిలోని గంగపాలెంలో వైసిపి నాయకులు బిజ్జం తిరుపతిరెడ్డి కుమార్తె పుష్పాలంకరణ వేడుకలు సోమవారం నిర్వహించారు. ఈ వేడుకల్లో జిల్లాపరిషత్ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ పాల్గొని చిన్నారిని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో వైఎస్‌ఎంపిపి సోము దుర్గారెడ్డి, మాజీ ఎంపిపి ఇత్తడి దేవదానం, నాయకులు కకర్ల కృష్ణారెడ్డి, కైపు సుబ్బారెడ్డి, రామిరెడ్డి పాల్గొన్నారు.

విద్యార్థులను అభినందిస్తున్న ప్రిన్సిపల్

విజేతలకు అభినందనలు

ప్రజాశక్తి-దర్శి

ఈ నెల 1 నుంచి 4 వరకూ నయరాలో నిర్వహించిన క్రీడా మరియు సాంస్కృతిక పోటీలలో ఆచార్య ఎన్‌జి రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థులు ప్రతిభ చూపారు. ప్రథమ, ద్వితీయ స్థానాల్లో నిలిచారు. ఈ సందర్భంగా ఆ విద్యార్థులకు కళాశాల ప్రిన్సిపల్ ప్రమీలరాణి, వైస్‌ప్రిన్సిపల్ రాజేష్‌చౌదరి, అధ్యాపకులు హరీష్, ప్రియాంక, మౌనిక, సుప్రజదేవ్ సోమవారం అభినందించారు.

విద్యార్థులకు వీడ్కోలు వేడుకలు

ప్రజాశక్తి-పెద్దదోర్నాల

మండల పరిధిలోని పెద్ద బొమ్మలాపురం జిల్లా పరిషత్ హై స్కూల్‌లో విద్యార్థులకు వీడ్కోలు వేడుకలు సోమవారం నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కిశోర్ కుమార్ ఆధ్వర్యంలో ఈ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా మస్తాన్ నాయక్ మాట్లాడుతూ విద్యార్థులు చదువులో రాణించాలన్నారు. పదో తరగతి పరీక్షల్లో మంచి మార్కులు సాధించి పాఠశాలకు మంచి గుర్తింపు తీసుకు రావాలన్నారు. ఈ సందర్భంగా విద్యార్థుల ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో సానికవరం జిల్లా పరిషత్ హైస్కూల్ ప్రధానోపాధ్యాయురాలు ఝాన్సీలక్ష్మి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు కిశోర్ ‌కుమార్, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

జరుగుమల్లిలో పొలం బడి

ప్రజాశక్తి- జరుగుమల్లి

స్థానిక రైతు భరోసా కేంద్రం వద్ద ఎఒ వై.యుగంధర్‌రెడ్డి ఆధ్వర్యంలో పొలం బడి కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎఒ యుగంధర్‌రెడ్డి ఘన జీవామృతం తయారీ, దాని వల్ల ప్రయోజనం గురించి వివరించారు. ఘన జీవామృతం వినియోగించడం వల్ల భూసారం పెరుగుతుందని తెలిపారు. భూమిలో వానపాములు వృద్ధి చెందుతాయని తెలిపారు. భూమి గుల్ల బారుతుందన్నారు. దీంతో పంట నాణ్యంగా పెరిగి అధిక దిగుబడి వస్తుందన్నారు. పంటకు వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుందన్నారు. ఘన జీవామృతం ఎకరానికి 400 కిలోలు వినియోగించాలని తెలిపారు. రైతులు వ్యవసాయ శాఖ అధికారుల సూచనలు, సలహాలు పాటించి అధిక దిగుబడులు సాధించాలన్నారు. ఈ కార్యక్రమంలో జరుగుమల్లి గ్రామ ఉద్యాన సహాయకులు శ్రీనివాసులు, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది ఎస్తేరమ్మ, పెద్దిరాజు, కరుణాకరన్,రైతులు పాల్గొన్నారు.

విఆర్‌ఒ బారినుంచి రక్షణ కల్పించాలి

బాధితుల వేడుకలు

ప్రజాశక్తి కంభం రూరల్- అర్ధవీడు

తమ భూమిని అక్రమంగా ఆన్‌లైన్ చేయించుకొని తమపై దౌర్జన్యాలకు పాల్పడుతున్న విఆర్‌ఒ నుంచి తమకు రక్షణ కల్పించాలని అర్ధవీడు మండలం పోతురాజుటూరు గ్రామానికి చెందినకొమిరే రామలింగయ్య, కొమిరే శ్రీనివాసులు వాపోతున్నారు. ఈ సందర్భంగా కొమిరే రామలింగయ్య మాట్లాడుతూ గన్నేపల్లి ఇలా కాలనీ సర్వేనెంబర్ 40/1 బిలో ఎ1.9 సెంట్లు తమ పూర్వీకులకు ప్రభుత్వం మంజూరు చేసినట్లు తెలిపారు. అయితే కటికల జయప్రకాశరావు అనే విఆర్‌ఒ ఆ భూమిలో 35 సెంట్లు స్థలాన్ని తమ పేరుతో అక్రమంగా ఆన్‌లైన్ చేయించుకున్నట్లు తెలిపారు. గతంలోనూ ఇదే విఆర్‌ఒ కుమిరే శ్రీనివాసులు తాతకొమిరే చెంచయ్యకు చెందిన ఎ 2.62సెంట్ల భూమిని కూడా అక్రమంగా ఆన్‌లైన్ చేయించుకున్నట్లు తెలిపారు. ఈ భూమిని మల్లికార్జున తాత చెంచయ్య 1998లో కటికల దేవదానం నుంచి కొనుగోలు చేసి రిజిస్టర్ చేయించుకున్నట్లు తెలిపారు. ఇదేమని అడిగితే తమపై ఎస్‌సి,ఎస్‌టి అట్రాసిటీ కేసు పెడతామని బెదిరింపులకు పాల్పడుతున్నట్లు తెలిపారు. శనివారం ఆయన వర్గీయులతో కలిసి తమ రాళ్లతో దాడి చేసినట్లు వారు వాపోయారు. సమస్యను మార్కాపురం సబ్ కలెక్టర్ దృష్టికి పలుమార్లు తీసుకెళ్లినట్లు తెలిపారు. విఆర్‌ఒ రాజకీయ నాయకుల అండదండలతో అధికారులను ప్రలోభాలకు గురి చేసి తమకు అన్యాయం చేస్తున్నాడని వాపోయారు. ఇప్పటికైనా ఉన్నతస్థాయి అధికారులు విచారణ జరిపి తమ న్యాయం చేయాలని వారు కోరారు.

మాజీ సైనికుల ర్యాలీ

ప్రజాశక్తి - గిద్దలూరు

ఢిల్లీలో జంతర్ మంతర్ వద్ద మాజీ సైనికులు తమ డిమాండ్ల సాధన కోసం చేస్తున్న నిరసన దీక్షకు మద్దతుగా గిద్దలూరు పట్టణంలో మాజీ సైనికులు భారీ ర్యాలీ నిర్వహించారు. గాంధీ బొమ్మ సెంటర్ నుంచి తహశీల్దారు కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం డిప్యూటీ తహశీల్దారు ప్రసాద్ కు వినతిపత్రం ఇచ్చారు. తొలుత గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కన్వీనర్ సెట్టెం వేణుగోపాల్ రావు, హానరరీ కెప్టెన్ జిసి. అంకన్న, సిహెచ్. లక్ష్మణ్ బాబు, ఎం. కోటారెడ్డి, దేవసహాయం, వై. లక్ష్మీ రెడ్డి, ఓ. శ్రీనివాసులు, వెంకట రమణా రెడ్డి, చంద్ర శేఖర్ రెడ్డి, వెంగల్ రెడ్డి, వెంకటేశ్వర్లు, పాండు, రాములు, ఓబయ్య, డేవిడ్ మాజీ సైనికులు పాల్గొన్నారు.

జగన్‌తోనే రాష్ట్రాభివృద్ధి

- రాష్ట్రాన్ని దివాలా తీయించిన వ్యక్తి చంద్రబాబు

- సంతనూతలపాడు ఎమ్మెల్యే సుధాకర్ బాబు

ప్రజాశక్తి - ఒంగోలు సబర్బన్

జగన్‌మోహన్‌రెడ్డి పాలనలోనే రాష్ట్రం సర్వతోముఖాభివృద్ధి సాధించడం సాధ్యమవుతోందని సంతనూతలపాడు ఎమ్మెల్యే టిజెఆర్.సుధాకర్‌బాబు తెలిపారు. వైసిపి జిల్లా కార్యాల యంలో సోమవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. జగన్‌మోహన్‌రెడ్డి నాయకత్వంలో రెండు రోజులపాటు విశాఖపట్నంలో నిర్వహించిన సమ్మిట్‌లో రూ.13 లక్షల కోట్ల పెట్టు బడులకు ఒప్పందాలు జరగడం రాష్ట్ర చరిత్రలో నిలిచిపోతుందన్నారు. నూతన ఒప్పందాల ద్వారా రాష్ట్రంలో 6 లక్షలకు పై చిలుకు యువతకు ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉపాధి అవకాశాలు రానున్నాయని చెప్పారు. జగన్‌మోహన్‌రెడ్డి పాలనపై నమ్మకంతోనే పారిశ్రామిక

మాట్లాడుతున్న ఎమ్మెల్యే సుధాకర్ బాబు

దిగ్గజాలు వైజాగ్ సమ్మిట్‌కు తరలివచ్చినట్లు తెలిపారు. చంద్రబాబునాయుడు లాగా ఆడంబరాలు చేసే స్వభావం జగన్‌మోహన్‌రెడ్డికి లేదని వైజాగ్ సమ్మిట్‌తో రుజువైందన్నారు. చంద్రబాబునాయుడు పాలనలో గతంలో రెండుసార్లు పారిశ్రామిక సమ్మిట్‌లు జరిపి దాదాపు రూ.10లక్షల కోట్ల ఎంఒయులు చేసినట్లు ఆనాడు గొప్పలు చెప్పుకున్నట్లు తెలిపారు. అయితే ఆ పెట్టుబడులు ఆచరణకు నోచుకోలేదని విమర్శించారు. ప్రత్యేక హోదా వద్దు, ప్రత్యేక ప్యాకేజి ముద్దు అని ఆనాడు చంద్రబాబు నాయుడు కేంద్రం వద్ద మోకరిల్లినందునే రాష్ట్రం అన్ని విధాల నష్టపోయిందన్నారు. రాష్ట్రానికి ప్రత్యేక హోదా ఉండి ఉంటే నేడు రాష్ట్రం పారిశ్రామికంగా ఎంతో అభివృద్ధి సాధించేదని చెప్పారు. రాష్ట్రాన్ని అన్ని విధాల దివాలా తీయించిన ఘనత చంద్రబాబుకు దక్కుతోందన్నారు. రాష్ట్రానికి పెద్ద ఎత్తున పారిశ్రామిక వేత్తలను రప్పించి రూ.13లక్షల కోట్ల ఎంఒయులు చేయించిన జగన్‌మోహన్‌రెడ్డికి జిల్లా ప్రజలు, ప్రజాప్ర పతినిధుల తరుపున కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు సుధాకర్ బాబు వెల్లడించారు. ఈ సమావేశంలో ఎఎంసి మాజీ చైర్మన్ ఇనగంటి పిచ్చిరెడ్డి, వైసిపి మద్దిపాడు మండల అధ్యక్షుడు మండవ అప్పారావు, నాగులుప్పలపాడు మండల అధ్యక్షుడు శ్రీమన్నారాయణ, వైసిపి నాయకులు కె. సుధాకర్‌రావు, ఎస్‌కె. బాబు, కాట్రగడ్డ శ్రీనివాసరావు, ఎం. సంజీవ, బత్తుల ప్రసన్న, నర్రా సురేష్ పాల్గొన్నారు.

శనగల కొనుగోలు కేంద్రం ప్రారంభం

ప్రజాశక్తి-కొనకనమిట్ల

మండల పరిధిలోని నాగరాజుకుంట రైతు భరోసా కేంద్రంలో రేగడపల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార కేంద్రం ఆధ్వర్యంలో శనగల కొనుగోలు కేంద్రాన్ని సోమవారం ప్రారంభించారు.ఈ సందర్భంగా రేగడపల్లి సొసైటీ అధ్యక్షుడు కామసాని వెంకటేశ్వరరెడ్డి మాట్లాడుతూ రైతులు పండించిన శనగలను కొనుగోలు కేంద్రంలో మద్దతు ధరకు విక్రయించుకోవాలని తెలిపారు. ఇ-క్రాప్ నమోదు చేసుకున్న రైతులు తాము పండించిన శనగలను కొనుగోలు కేంద్రంలో అమ్ముకోవచ్చునని తెలిపారు. క్వింటా శనగలు రూ.5335 కొనుగోలు చేయనున్నట్లు ఎఒ రంగలక్ష్మీ తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతులు, వవ్యసాయ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి పనులు పరిశీలన

ప్రజాశక్తి-హనుమంతునిపాడు

మండల పరిధిలోని మోరవారిపల్లి గ్రామంలో నిర్వహిస్తున్న ఉపాధి హామీ పనులను ఎంపిడిఒ జివి.కష్ణారావు సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంపిడిఒ మాట్లాడుతూ కూలీల మస్టర్లలో అవినీతి జరిగినచో ఉపేక్షించేదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎపిఎం వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

నవధాన్యాల సాగుతో భూసారం పెంపు

ప్రజాశక్తి-పెద్దారవీడు

నవధాన్యాల సాగుతో భూసారం పెరుగుతుందని మార్కాపురం డివిజన్ మాస్టర్ ట్రైనర్ లలితమ్మ తెలిపారు. మండల పరిధిలోని దేవరాజుగట్టు గ్రామానికి చెందిన యాచవరం రవిచంద్ర పొలంలో ఎఒ బుజ్జి బాయి పర్యవేక్షణలో నవధాన్యాలు సోమవారం వెదజల్లడం జరిగింది. ఈ సందర్భంగా లలితమ్మ మాట్లాడుతూ విత్తన గుళికల తయారీపై అవగాహన కల్పించారు. బీజామతం, ఘనజీవామతం, కర్ర బూడిద, పుట్టా లేదా గట్టుమన్ను భూమిని 365 రోజులు పచ్చగా కప్పి ఉంచడం వల్ల భూమికి అనేక రకాలుగా పోషకాలు లభిస్తాయన్నారు. అనేక జాతుల విత్తనాలను విత్తడం వల్ల వివిధ రకాల సూక్ష్మ జీవులు వద్ధి చెంది భూసారం పెరుగుతుందని తెలిపారు. నాణ్యమైన పంట దిగుబడి లభిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎఒ బుజ్జిబాయి, విఎఎలు, ప్రకృ వ్యవసాయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పోలింగ్ కేంద్రాల్లో పరిశీలన

కొండపి : ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా కొండపిలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలను సిఐ మాతంగి శ్రీనివాసరావు సోమవారం పరిశీలించారు. స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలోని పోలింగ్ కేంద్రాన్ని పరిశీలించారు. పోలింగ్ కేంద్ర పరిదిలోని సమస్యాత్మక ప్రదేశాల గురించి అడిగి తెలుసుకున్నారు ఈ కార్యక్రమంలో పొన్నలూరు ఎస్ఐ రాజారావు, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మేకపాటికి దారపనేని వినతి

ప్రజాశక్తి-పామూరు

ప్రకాశం జిల్లాలోని పామూరు మండలం, నెల్లూరు జిల్లాలోని వరికుంటపాడు మండలం రైతులకు సాగునీరు అందిస్తున్న నక్కలగండి రిజర్వాయర్ పూర్తిస్థాయిలో నీరు ఉన్నప్పటికీ రైతులకు ఉపయోగ పడటం లేదని కనిగిరి ఎఎంసి మాజీ చైర్మన్ దారపనేని చంద్రశేఖర్ తెలిపారు. రిజ్వరాయర్‌లోని నీరు రైతులకు ఉపయోగ పడేలా చర్యలు తీసుకోవాలని ఉదయగిరి ఎమ్మెల్యే మేకపాటి చంద్రశేఖర్ రెడ్డికి సోమవారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా దారపనేని మాట్లాడుతూ ప్రాజెక్టుకు సంబంధించిన ఉత్తర, దక్షిణ కాలువలు అధ్వానంగా ఉన్నట్లు తెలిపారు. వాటికి మరమ్మతలు చేపట్టి రైతులకు నీరందేలా చర్యలు తీసుకోవాలని కోరారు. త్వరలో జరగనున్న అసెంబ్లీ సమావేశాల్లో ఇరిగేషన్ చర్చించి నక్కలగండి రిజర్వాయర్ కాలువలకు మరమ్మతులు చేపట్టేలా కృషి చేయాలని కోరారు. ఈ సందర్భంగా మేకపాటి చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ ఇరిగేషన్ మంత్రితో చర్చించి నక్కలగండి రిజర్వాయర్‌కాలువల మరమ్మతులు చేపట్టేలా కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నూతంగి వెంకట నరసింహారావు, తిరివీధి హరికష్ణ పాల్గొన్నారు.

లక్ష్మీనరసింహస్వామి గరుడోత్సవం

ప్రజాశక్తి- మర్రిపూడి

లక్ష్మీ నరసింహాస్వామి

జిల్లాలోని ప్రముఖ పుణ్యక్షేత్రాలలో ఒకటైన శ్రీ పృధులగిరి లక్ష్మీ నరశింహస్వామి తిరునాళ్ల సోమవారం వైభవంగా నిర్వహించారు. దీంతో పృధులగిరి భక్తులతో పోటెత్తింది. ఈనెల 1 నుంచి 11 వరకూ బ్రహ్మోత్సవాలు నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా ఆలయ ప్రధాన అర్చకులు నారాయణం వెంకటరమణాచార్యులు, ఆదిశేషాచార్యులు, మురళికృష్ణమాచార్యుల ఆధ్వర్యంలో స్వామి వారి ప్రత్యేకంగా అలంకరించి పూజలు నిర్వహించారు. గరుడసేవ సందర్భంగా స్వామివారిని పల్లకిపై ఉంచి మెట్ల మార్గాన ఊరేగించారు. వివిధ ప్రాంతాలకు చెందిన భక్తజనం స్వామివారిని దర్శించుకుని పూజలు నిర్వహించారు. రాష్ట్ర నలు మూలల నుంచి వచ్చిన భక్తుల కోసం దేవాదాయశాఖ ఇఒ ఎం శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ప్రత్యేక ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సత్రాలలో భక్తులకు అన్నదానం నిర్వహించారు. దర్శి డిఎస్‌పి వి. నారాయణస్వామిరెడ్డి ఆధ్వర్యంలో కొండపి సిఐ శ్రీనివాసరావు, మర్రిపూడి, పొదిలి, కొనకనమిట్ల మండలాల ఎస్ఐలు, పోలీసు సిబ్బంది బందోస్తు నిర్వహించారు.

స్వామి వారినిదర్శించుకున్న ప్రముఖులు

శ్రీ పృధులగిరి లక్ష్మినరశింహస్వామి తిరునాళ్ల సందర్భంగా పలువురు ప్రముఖులు స్వామివారిని దర్శించుకుని పూజలు చేశారు. ఈ సందర్భంగా రెడ్ల అన్నదాన సత్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో రాష్ట్ర

మాట్లాడుతున్న డాక్టర్ మాదాసి వెంకయ్య

ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ కుప్పం ప్రసాద్ మాట్లాతూ శ్రీ పృధులగిరి పుణ్యక్షేత్రం అభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తానన్నారు. ఈ నెల 13న సత్రాల వద్ద నుంచి స్వామి వారి వరకూ తారురోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేయనున్నట్లు తెలిపారు. పిడిసిసి బ్యాంక్ చైర్మన్ మాదాసి వెంకయ్య మాట్లాడుతూ దార్మిక సేవా కార్యక్రమాలు హిందూ సాంప్రదాయ ఔవున్యత్యాన్ని చాటుతాయన్నారు. ఎంపిపి వాకా వెంకటరెడ్డి మాట్లాడుతూ ఫృదులగిరి క్రింద నుండి సత్రాలు వరకు రోడ్డు నిర్మాణానికి సహకరించాలని నాయకులను కోరారు. ఈ సందర్భంగా రోడ్డు నిర్మాణానికి అయ్యే ఖర్చు సుమారు 50 శాతం దాతల నుంచి సమకూర్చుస్తామని తెలిపారు. తన వంతు సాయంగా రూ. 8 లక్షలు ప్రకటించారు. స్వామి వారిని దర్శించుకున్న వారిలో కొండపి ఎమ్మెల్యే డోలా బాల శ్రీవీరాంజనేయస్వామి, రాష్ట్ర ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టరు పల్లెర్ల నరసింహారెడ్డి, దొనకొండ ఎంపిపి ఉషామురళి, కమ్మ కార్పొరేషన్ చైర్మన్ అరుణమ్మ, మర్రిపూడి, చిమట సొసైటీ అధ్యక్షులు బివి.భాస్కరరెడ్డి, మాకినేని వెంకట్రావు, వైసిపి మండల అధ్యక్షులు బోదా రమణారెడ్డి, నాయకులు మాచేపల్లి నాగయ్య, ఇనుకొల్లు మాదిరెడ్డి, సారెడ్డి యోగిరెడ్డి, పుల్లారెడ్డి పాల్గొన్నారు.

మానవ అక్రమ రవాణాను అరికట్టాలి

తహశీల్దారు రవీంద్రారెడ్డి

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

మానవ అక్రమ రవాణా హేయమైన చర్య అని తహశీల్దారు రవీంద్రారెడ్డి తెలిపారు. ఎంపిడిఒ సమావేశపు భవనంలో విలేజ్ లెవల్ చైల్డ్ ప్రొటెక్షన్ కమిటీ సమావేశం సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా తహశీల్దారు రవీంద్రారెడ్డి మాట్లాడుతూ ప్రపంచంలో డ్రగ్స్, ఆయుధాల రవాణా తరువాత మానవ అక్రమ రవాణా ఆందోళన కలిగిస్తుందన్నారు. స్వలాభం కోసం కొందరు మనుషులను కొనడం, అమ్మడం చేస్తుంటారని చెప్పారు. కొందరు అవకాశ వాదులు సినిమాలు, టివిల్లో అవకాశాలు ఇప్పిస్తామని చెబుతూ ఎక్కువగా మధ్యతరగతి మహిళలను, అమ్మాయిలను ఈ ఊబిలోకి లాగుతున్నట్లు తెలిపారు. మరికొందరు మహిళలు, పిల్లలను కిడ్నాప్ అమ్ముకొంటున్నట్లు తెలిపారు. స్త్రీ శిశు సంక్షేమ శాఖ అధికారులు, పోలీసులు, స్వచ్ఛంద సంస్థలు కలిసి కట్టుగా పనిచేస్తే మానవ అక్రమ రవాణాను నివారించవచ్చున్నారు. బాలల హక్కులు, విద్యారంగం, వైద్యరంగం, పౌష్టికాహార లోపం, జేజే యాక్టు, లైంగిక వేధింపులు, శిశు నిర్ధారణ పరిక్షలు, బాల్య వివాహాలు, బడిబాట, సిఎల్‌సి సెంటర్లు, న్యూట్రి గార్డెన్ తదితర అంశాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ రంగసుబ్బరాయుడు, ఎంఇఒ ఆంజనేయులు, సిడిపిఒ ఎం. పద్మావతి, వెంకటాద్రిపాలెం ప్రభుత్వ వైద్యాధికారి నాయబ్ రసూల్, అంగన్‌వాడీ సూపర్ వైజర్లు పద్మ, సుబ్బమ్మ, హేమలత, షార్డ్స్ టీం సభ్యులు, అంగన్‌వాడీలు, మహిళా పోలీసులు, ఆశా వర్కర్లు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

రథోత్సవ ఏర్పాట్లు పరిశీలన

గిద్దలూరు : మండల పరిధిలోని నరవ గ్రామంలో ఈ నెల 18న శ్రీ లక్ష్మి నరసింహ స్వామి రథోత్సవం నిర్వహించనున్నారు. రథోత్సవం సందర్భంగా పట్టిష్ట బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు ఎస్ఐ బ్రహ్మనాయుడు తెలిపారు. నరవ గ్రామంలో సోమవారం ఎస్ఐ పర్యటించారు. రథోత్సవం నిర్వహించే రహదారులను, వాహనాల పార్కింగ్ స్థలాలను ఎస్ఐ పరిశీలించారు. అక్కడి ఏర్పాట్ల గురించి సర్పంచి బండి శ్రీనివాసులును అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ ట్రాఫిక్ సమస్యలు లేకుండా బందోబస్తు ప్రణాళిక సిద్ధం చేస్తున్నామన్నారు. తిరునాళ్లకు వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచి బండి శ్రీనివాసులు, ఆలయ నిర్వాహకులు, వైసిపి నాయకులు బండి వెంకట స్వామి, ఆలయ పూజారి, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

ఆర్గనైజింగ్ కమిటీ సభ్యుడిగా పిల్లి హజరత్తయ్య

శింగరాయకొండ : పపంచ తెలుగు సాహితీ బ్రహ్మోత్సవాల ఆర్గనైజింగ్ కమిటీ సభ్యుడిగా ప్రముఖ కవి, పాకల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులు పిల్లి హజరత్తయ్య నియమితులయ్యాడు. ప్రపంచ తెలుగు సాహిత్య సాంస్కృతిక అకాడమీ చైర్మన్ మరియు శ్రీశ్రీ కళావేదిక అంతర్జాతీయ చైర్మన్ డాక్టర్ కత్తిమండ ప్రతాప్ ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేశారు. ఐఎస్ఒ గుర్తింపు పొందిన అంతర్జాతీయ సాహిత్య సాంస్కృతిక సామాజిక సేవా సంస్థ శ్రీ శ్రీ కళావేదిక, ఇంద్రాణి చారిటబుల్ ట్రస్ట్ సంయుక్త ఆధ్వర్యంలో ఏప్రిల్ 9 ,10 తేదీల్లో తిరుపతి పట్టణంలోని మహాకళాక్షేత్రంలో 48 గంటల పాటు ప్రపంచ రికార్డు కార్యక్రమం నిర్వహించనున్నారు. కళాకారులు ప్రోత్సాహం కోసం ప్రపంచ కవితోత్సవం, సాహిత్య సదస్సులు, కళా ప్రదర్శనలు తదితర సాహిత్య సాంస్కృతిక కార్యక్రమాల ద్వారా ప్రపంచ తెలుగు సాహితీ బ్రహ్మోత్సవాలు వరల్డ్ రికార్డును కైవసం చేసు కోకున్నాయి. ఇలాంటి బహత్తర కార్యక్రమానికి ఆర్గనైజింగ్ కమిటీ సభ్యులుగా పాలుపంచుకునే తనకు అవకాశం కల్పించిన డాక్టర్ కత్తిమండ ప్రతాప్‌కి పిల్లి హజరత్తయ్య ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ప్రపంచ తెలుగు సాహితీ బ్రహ్మోత్సవాలకు ఆర్గనైజింగ్ కమిటీ సభ్యులుగా నియమితులైన పిల్లి. హజరత్తయ్యను పాకల గ్రామస్తులు, కవులు,ఉపాధ్యాయులు అభినందించారు.

ఎఒకు సన్మానం

ప్రజాశక్తి-ముండ్లమూరు

మండల వ్యవసాయ అధికారిగా గత ఐదు సంవత్సరాలుగా పనిచేసి తెలంగాణా రాష్ట్రం చేజర్ల మండలం సూర్యాపేటకు బదిలీపై వెళ్లిన జెడ్. శ్రీధర్‌ను స్థానిక ఆర్‌బికె కేంద్రంలో సోమవారం ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో అద్దంకి ఎడిఎ ధనరాజ్, తాళ్లూరు ఎఒ ప్రసాదరావు,ముండ్లమూరు ఎఒ మేరమ్మ, విఎఎలు పాల్గొన్నారు.

శనగ దిగుబడి ఆశాజనకం

ప్రజాశక్తి-పంగులూరు

శనగ పంట దిగుబడి ఈ సంవత్సరం ఆశాజనకంగా ఉంది. సంవత్సరం రెండు నెలల క్రితం కురిసిన అధిక వర్షాలకు, శెనగ పంట మొత్తం పూర్తిగా పోయిందని భావించిన రైతాంగానికి, ఈ సంవత్సరం దిగుబడులు ధైర్యాన్నిచ్చాయి. గత నాలుగు సంవత్సరాలుగా శనగ దిగుబడులు సక్రమంగా లేకపోవడంతో వచ్చిన పంటను సకాలంలో సరైన ధరలు లేకపోవడంతో రైతులు పంట మొత్తాన్ని కోల్డ్ స్టోరేజ్‌లో పెట్టారు. పెట్టుబడుల కోసం తెచ్చిన అప్పులకు వడ్డీలు పెరగటం, కోల్డ్ స్టోరేజ్‌లో ఉన్న సరుకుకు అద్దె పెరగటం వలన, రైతాంగం ఈ సంవత్సరం శనగ పంటపై అంతగా ఆసక్తి చూపించలేదు. అసలు ఒక దశలో శనగ సాగు చేయాలా? వద్దా? అనే సందిగ్ధంలో కూడా పడిపోయారు. గత సంవత్సరం మండలంలో 5,500 ఎకరాలలో సాగు చేసిన రైతాంగం, ఈ సంవత్సరం 4,100 ఎకరాల్లో శనగలు సాగు చేశారు. మండలంలో ఈ సంవత్సరం సుమారు 1,400 ఎకరాల్లో శనగ సాగు తగ్గింది. అధిక వర్షాలకు శనగ పూర్తిగా పోయింది అనుకున్న

మిషన్ వేసి శనగ నూర్చుతున్న దృశ్యం

రైతాంగం డీలాపడిపోయారు. అయితే అధిక వర్షాలకు శెనగ పైరు తట్టుకొని నిలబడింది. ఆ పంటపై ఆశలు చావని రైతాంగం, మంచి మందులు వాడి జాగ్రత్తగా పంటను కాపాడుకున్నారు. దీంతో, ఇప్పుడు శనగ మంచి దిగుబడులను ఇస్తోంది. జె జె – 11 రకం శనగలు ఎకరాకు 8 నుంచి 12 క్వింటాళ్ల వరకు దిగుబడి వస్తుంది. గతంలో ఏడెమిది క్వింటాళ్ల దిగుబడి వచ్చిందంటేనే రైతులు చాలా గొప్పగా చెప్పుకునే వారు. ఇప్పుడు 12 క్వింటాళ్ల వరకు దిగుబడి రావటంతో, రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం మద్దతు ధర క్వింటాకు రూ.5,335 ప్రకటించగా ప్రైవేట్ వ్యాపారులు మాత్రం రూ.4,600 రూపాయలకు మాత్రమే అడుగుతున్నారని కొందరు రైతులు తెలిపారు. తాము ప్రభుత్వం ప్రకటించిన రేటుకి అమ్ముకోవాలని చూస్తున్నామని కొందరు రైతులు తెలిపారు. ఈ సంవత్సరం శనగ పెట్టుబడి ఎకరాకు 15 వేల రూపాయల వరకు అయ్యింది. అందువలన సొంత భూమి గల రైతులకు, ఈ సంవత్సరం శనగ పంట లాభదాయకంగానే ఉంది. కౌలు రైతులకు మాత్రం 10 క్వింటాళ్ల దిగుబడి దాటితేనే లాభం వస్తుందని కొంతమంది కౌలు రైతులు తెలిపారు. కౌలు ఈ సంవత్సరం పంగులూరు ప్రాంతంలో శనగ పంట వేసే పొలాలు ఎకరం 12 నుంచి 14 వేల వరకు ధర ఉంది. అందువలన కౌలు రైతులకు 10 క్వింటాళ్లు దాటితేనే లాభం వస్తుందని చెబుతున్నారు. ఏది ఏమైనా ఈ సంవత్సరం శనగ పంట లాభదాయకంగానే ఉందని, మంచి దిగుబడులు వచ్చాయని రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

సృజన నూతన కార్యవర్గం ఎన్నిక

ప్రజాశక్తి-అద్దంకి

పట్టణంలోని శ్రీరామ సుశీల నిలయంలో జరిగిన సృజన శాశ్వత సభ్యుల సమావేశంలో నూతన కార్యవర్గాన్ని సోమవారం ఏకగ్రీవంగా ఎన్నికున్నారు. అధ్యక్షులుగా గాడేపల్లి దివాకర దత్, ప్రధాన కార్యదర్శిగా కేశవమటం అనిల్ కుమార సూరి, కోశాధికారిగా ఇలపావులూరి శేషతల్ప సాయి, ఉపాధ్యక్షులుగా సంకా సుబ్రహ్మణ్యం (బాబు), లక్కరాజు శ్రీనివాసరావు, సహాయ కార్యదర్శులుగా షేక్ మహమ్మద్ రఫీ, మలాది శ్రీనివాసరావు ప్రచార కార్యదర్శులుగా అద్దంకి లెవి ప్రసాద్, అనంత నాగేశ్వరరావు ఎన్నికయ్యారు. ముందుగా శ్రీమాన్ నారాయ ణం బాల సుబ్రహ్మణ్యం అధ్యక్షతన సృజన కార్యవర్గ శాశ్వత సభ్యుల సమావేశం జరిగింది. గత మూడు సంవత్సరాలకు పైగా సృజన కార్యవర్గ బాధ్యతలు నిర్వహించిన పుట్టంరాజు శ్రీరామ చంద్ర మూర్తి బృందం పదవీ విరమణ చేశారు. పుట్టంరాజు శ్రీరామ చంద్రమూర్తిని, వారి కార్యవర్గ సభ్యులను సృజన ఇతోధికంగా సత్కరించింది. సృజన విశిష్ట సలహాదారులు వీరవల్లి సుబ్బారావు (రుద్రయ్య)ను గౌరవ

పుట్టంరాజు శ్రీరామచంద్రమూర్తి దంపతులను సన్మానిస్తున్న దృశ్యం

సలహాదారులు కందుల నాగిరెడ్డి ఆత్మీయ సలహాదారులు డివిఎం సత్యనారాయణను, ఇతర శాశ్వత సభ్యులను సృజన సత్కరించింది. కాటూరి వెంకటనర్సయ్య, చుండూరి మురళీ సుధాకర్ తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు. వీరవల్లి సుబ్బారావు, కె అనిలకుమార్ సూరి, జాగర్లమూడి ప్రతాప్, గాడేపల్లి దివాకర్‌దత్, డివిఎం సత్యనారాయణ, లక్కరాజు శ్రీనివాసరావు తదితరులు పుట్టంరాజు సృజన అధ్యక్షునిగా చేసిన సేవలను కొనియాడారు. పుట్టంరాజు శ్రీరామచంద్రమూర్తి దంపతులను సృజన నూతన కార్యవర్గం ఘనంగా సత్కరించింది.

ఫౌండేషన్ సేవలు నిరుపమానం: కోన

ప్రజాశక్తి-బాపట్ల రూరల్

వైద్య శిబిరంలో పాల్గొన్న ఎమ్మెల్యే కోన

జగన్మామ సంక్షేమ సంవత్సరం పేరుతో బజరంగ్ ఫౌండేషన్ చేస్తున్న సేవలు నిరుపమానమని బాపట్ల శాసనసభ్యులు కోన రఘుపతి అన్నారు. బాపట్ల మండలం ముత్తాయ పాలెం గ్రామంలో బజరంగ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో చేపట్టిన ఉచిత నేత్ర వైద్య శిబిరానికి ఎమ్మెల్యే కోన రఘుపతి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అన్ని అవయవాల్లో కళ్లు పధానమైనవని పేర్కొన్నారు. బజరంగ్ నేత్ర జ్యోతి వైద్య శిబిరంలో ప్రజలకు కంటి పరీక్షలు చేసి ఉచితంగా కళ్లజోళ్లు అందించే కార్యక్రమం అభినందనీయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన బజరంగ్ ఫౌండేషన్ సీఈవో అంబటి మురళీకృష్ణ మాట్లాడుతూ.. జగనన్న సంక్షేమ పాలన స్ఫూర్తిదాయకమని, చారిత్రాత్మకమైన ప్రజా సంక్షేమం కార్యక్రమాలను అందిస్తున్న జగనన్న పాలనకు సంఘీభావంగా, ఓ అనిర్వచనీయమైన భావోద్వేగంతో ఈ జగన్మామ సంక్షేమ సేవా సంవత్సరాన్ని కొనసాగిస్తున్నట్లు పేర్కొన్నారు. ఇప్పటివరకు ఆరు శిబిరాలను ఏర్పాటు చేసి, సుమారు 6000 మందికి నేత్ర వైద్య సేవలను అందించినట్లు వివరించారు. ఈ కార్యక్రమానికి అనుసంధానంగా ముత్తాయపాలెం పరిసర ప్రాంతాలలోని నాలుగు ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లను బజరంగ్ ఫౌండేషన్ సీఈవో అంబటి మురళీకృష్ణ అందజేశారు. నారీ రుతువు కార్యక్రమంలో భాగంగా ఆయా పాఠశాలల్లోని కిశోర బాలికలకు శానిటరీ నాప్‌కిన్‌లను ఫౌండేషన్ తరపున అందజేశారు. ఈ కార్యక్రమంలో బాపట్ల ఎంపీపీ చిన్న పోతుల హరిబాబు, సీనియర్ వైసీపీ నాయకులు, ప్రముఖ న్యాయవాది కళ్లం హరినాథరెడ్డి పాల్గొన్నారు.

పది పరీక్షలకు పగడ్బందీ ఏర్పాట్లు

ప్రజాశక్తి-పర్చూరు

ఏప్రిల్ 3వ తేదీ నుంచి జరగనున్న పదో తరగతి పరీక్షలకు పూర్తి ఏర్పాట్లు చేసినట్లు పర్చూరు ఉప విద్యాశాఖాధికారి అత్తోటి కిరణ్‌కుమార్ తెలిపారు. సోమవారం ఆయన 'ప్రజాశక్తి'తో మాట్లాడుతూ మొత్తం 53 సెంటర్లలో పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. వాటిలో ఏ సెంటర్ 19, బి సెంటర్ 22, సి సెంటర్ 12 సెంటర్లుగా నిర్ణయించామన్నారు. జిల్లా పరిషత్ హైస్కూలు చిన్నగంజాంలో 300 మంది, జడ్పీ హైస్కూలు కడవకుదురులో 180 మంది, జడ్పీహెచ్ స్కూలు పందిళ్లపల్లిలో 180 మంది, జడ్పీహెచ్ స్కూలు (బాలికలు) వేటపాలెంలో 280 మంది, బివిఅండ్‌బిఎన్ హైస్కూలు జాండ్రపేటలో 150 మంది, కెజిఎంహెచ్‌ఎస్ చీరాలలో 180 మంది, ఎన్‌ఆర్‌అండ్‌పిఎం హైస్కూలు చీరాలలో 250 మంది, ఏఆర్ హైస్కూలులో 200 మంది, మదర్ థెరిస్సా హైస్కూలు చీరాలలో 150 మంది, శ్రీ చైతన్య హైస్కూలులో 160 మంది, జడ్పీహెచ్‌ఎస్ కొత్తపేట చీరాలలో 340 మంది, భాష్యం చీరాలలో 200 మంది, నారాయణ హైస్కూలు చీరాలలో 200 మంది, గౌతమి హైస్కూలు చీరాలలో 180 మంది, జడ్పీ హైస్కూలు ఈపురుపాలెంలో 220 మంది, జడ్పీహెచ్ స్కూలు (బాలికలు), ఈపురుపాలెంలో 220 మంది, జడ్పీహెచ్‌ఎస్

ఉప విద్యాశాఖాధికారి కిరణ్‌కుమార్

స్వర్ణలో 160 మంది, వైఆర్‌ఎస్ హైస్కూలు పర్చూరులో 200 మంది, ఎస్‌ఎఫ్‌ఎస్ ఇంగ్లీషు మీడియం హైస్కూలు నాగులపాలెంలో 200 మంది, ఆక్స్‌ఫర్డ్ హైస్కూలు పర్చూరులో 200 మంది, ఎస్‌కెపివిఎస్ హైస్కూలు పూసపాడులో 120 మంది, జడ్పీ హైస్కూలు పూనూరులో 140 మంది, జడ్పీహెచ్ స్కూలు యద్దనపూడిలో 160 మంది, జడ్పీహెచ్ జె పంగులూరులో 220 మంది, పిఎస్‌ఎన్‌సిహెచ్‌ఎస్ ముప్పవరంలో 180 మంది, జడ్పీ హైస్కూలు మార్టూరులో 180 మంది, జడ్పీహెచ్‌ఎస్ వలపర్లలో 320 మంది, జడ్పీహెచ్‌ఎస్ బల్లికురవలో 200 మంది, కెజిబివి బల్లికురవలో 120 మంది, గవర్నమెంట్ హైస్కూలు సంతమాగులూరులో 180 మంది, జడ్పీహెచ్‌ఎస్ చవిటిపాలెంలో 240 మంది, బాలికోన్నత పాఠశాల (బి) అద్దంకిలో 200 మంది, గరల్స్ హైస్కూలు (జి) అద్దంకిలో 240 మంది, జడ్పీహెచ్‌ఎస్ తిమ్మాయపాలెం అద్దంకిలో 240 మంది, జడ్పీహైస్కూలులో కాకానిపాలెం అద్దంకిలో 140 మంది, శ్రీ చైతన్య హైస్కూలు అద్దంకిలో 240 మంది, బెల్ అండ్ బెనెట్ హైస్కూలు అద్దంకిలో 100 మంది, జడ్పీ హైస్కూలు మేదరమెట్లలో 180 మంది, ఆర్నాల్డ్స్ హైస్కూలు మేదరమెట్లలో 160 మంది, జడ్పీహెచ్ ద్రోణాదులలో 220 మంది, జడ్పీహెచ్‌ఎస్ ఏల్చూరులో 180 మంది, జడ్పీ హైస్కూలు మక్కెనవారిపాలెంలో 140 మంది, జడ్పీహెచ్ స్కూలు అన్నంభొట్లవారిపాలెంలో 70 మంది, జడ్పీ హైస్కూలు పావులూరులో 140 మంది వెరసి మొత్తం 9,042 మంది విద్యార్థులు పరీక్షకు హాజరవుతున్నారని తెలిపారు.

అద్దంకి మండలంలో 4,253 మంది, బల్లికురవ మండలంలో 459 మంది, చిన్నగంజాం మండలంలో 434 మంది, చీరాల మండలంలో 2,158 మంది, ఇంకొల్లు మండలంలో 814 మంది, జె పంగులూరు మండలంలో 430 మంది, కారంచేడు మండలంలో 182 మంది, కొరిశపాడు మండలంలో 489 మంది, మార్టూరు మండలంలో 981 మంది, పర్చూరు మండలంలో 635 మంది, సంతమాగులూరు మండలంలో 694 మంది, వేటపాలెం మండలంలో 738 మంది, యద్దనపూడి మండంలంలో 283 మంది పరీక్షలకు హాజరవుతున్నారని కిరణ్‌కుమార్ వివరించారు.

నేడు మెగా జాబ్ మేళా

ప్రజాశక్తి-చీరాల

పట్టణంలోని స్థానిక ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో జవహర్ నాలెడ్జి కేంద్రం ఆధ్వర్యంలో మెగా జాబ్ మేళాను నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ సిహెచ్ రమణమ్మ ప్రకటనలో తెలిపారు. ఈ జాబ్ మేళాలో ప్రముఖ కంపెనీలైన భారత్ పియా లిమిటెడ్, జెడ్‌టిటి ఇండియా ప్రైవేట్ లిమిటెడ్, డిక్సాస్ టెక్నాలజీస్, టాటా టొయో రేడిఎటర్స్, వేర్మిరెస్, ఎస్ఎస్ ఇన్స్ట్రుమెంట్స్ ఇండియా లిమిటెడ్, డైకిన్, జోయాలుక్కాస్, తిమ్మాయపాలెంలో గల ప్రముఖ టెక్స్టైల్ కంపెనీ అయిన వసంత టెక్స్టైల్ లిమిటెడ్, గుంటూరులోని అపెక్స్ సాఫ్ట్ సొల్యూషన్స్, మొదలగు కంపెనీలు హాజరవుతున్నాయని జెకెసికో ఆర్డినేటర్ సాయిప్రసన్న తెలిపారు. జాబ్ మేళాకు హాజరయ్యే అభ్యర్థులు ఎస్ఎస్‌సి, ఇంటర్, ఐటిఐ, డిప్లొమా, బిటెక్, ఏదైనా డిగ్రీ పాస్ లేదా ఫెయిల్ అర్హత కలిగి 18 నుంచి 32 మధ్య వయస్సు గల వారు తమ ఒరిజినల్ సర్టిఫికెట్స్, జిరాక్స్ కాపీలతో పాటు బయోడేటా, రెజ్యూమ్, ఆధార్, పాస్‌పోర్ట్ ఫొటో నేరుగా ఇంటర్వ్యూకు హాజరు కావచ్చని కళాశాల ప్రిన్సిపాల్ తెలిపారు. ఎంపికైన అభ్యర్థులకు ఆకర్షణీయమైన జీతంతో పాటు పిఎఫ్, ఇఎస్ఐ ఉచిత హాస్టల్ వసతి మరియు ఉచిత ట్రాన్స్‌పోర్ట్ సౌకర్యం ఉన్నట్లు తెలిపారు. వివరాలకు కళాశాలలోని జెకెసి సెంటరులో లేదా 8341096460 నెంబరును సంప్రదించాలని వారు కోరారు.

పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన అధికారులు

ప్రజాశక్తి-సంతనూతలపాడు రూరల్

ఈ నెల 13వ తేదీన జరుగనున్న ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి స్థానిక జడ్పీ హైస్కూల్లో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలను తహశీల్దారు శీలం శ్రీనివాసరావు, ఎంపీడీవో కే రాఘవేంద్ర సోమవారం పరిశీలించారు. హైస్కూల్‌లో మూడు పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. పోలింగ్ ఉదయం ఎనిమిది గంటల నుంచి సాయంత్రం నాలుగు గంటల వరకు జరుగుతుందని వారు తెలిపారు. ఓటు హక్కు వినియోగించుకునేవారు ప్రభుత్వం జారీ చేసిన ఓటరు స్లిప్పుతోపాటు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు జారీ చేసిన ఏదో ఒక గుర్తింపు కార్డు తీసుకొని రావాల్సి ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దారు కార్యాలయ సీనియర్ అసిస్టెంట్ బత్తుల శ్రీనివాసరావు, వీఆర్వోలు కే హనుమంతరావు, ఎం మరియకుమార్ పాల్గొన్నారు.

వైష్ణవి గార్డెన్స్‌ను ప్రారంభిస్తున్న మంత్రి సురేష్

వైష్ణవి గార్డెన్స్ ప్రారంభం

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

యర్రగొండపాలెం పట్టణంలోని వినుకొండ రోడ్డులో నూతనంగా ఏర్పాటు చేసిన వైష్ణవి గార్డెన్స్ ఫంక్షన్ హాలును రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్ సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి సురేష్ మాట్లాడుతూ అభివృద్ధి చెందుతున్న యర్రగొండపాలెంలో అన్ని రకాల హంగులతో సువిశాలమైన ప్రాంగణంలో పెళ్లిళ్లలకు, ఫంక్షన్లకు ఉపయోగపడే విధంగా వైష్ణవి గార్డెన్స్‌ను ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. వైష్ణవి గార్డెన్స్ యజమానులను అభినందించారు. ఈ కార్యక్రమంలో వైష్ణవి గార్డెన్స్ యజమానులు ఒంగోలు శ్రీనివాసులు, ఆవుల మంత్ర నారాయణరెడ్డి, దిరిశాల బ్రహ్మయ్య, తోట ఆనందరావు, ఎఎంసి చైర్మన్ ఉడుముల శ్రీనివాసరెడ్డి, ఎఎంసి మాజీ చైర్మన్ ఒంగోలు మూర్తిరెడ్డి, ఎంపిపి దొంతా కిరణ్ గౌడ్, జడ్‌పిటిసి చేదూరి విజయభాస్కర్, జిల్లా కో ఆప్షన్ సభ్యుడు సయ్యద్ షాబీర్ బాషా, వైసిపి మండల కన్వీనర్ కొప్పర్తి ఓబుల్‌రెడ్డి, పుల్లలచెరువు మండల వైసిపి కన్వీనర్ బివి.సుబ్బారెడ్డి, సర్పంచి రామావత్ అరుణాబాయి, నాయకులు ఐవి సుబ్బారావు, పిచ్చయ్య, హరిబాబు, రాములు నాయక్ పాల్గొన్నారు.

కుర్చీలాటలో పాల్గొన్న స్వయం సహాయ సంఘాల సభ్యులు

మెప్మా ఆధ్వర్యంలో ఆటల పోటీలు

ప్రజాశక్తి - ఒంగోలు సబర్బన్

ఈనెల 8న మహిళా దినోత్సవం సందర్భంగా మెప్మా ఆధ్వర్యంలో నగరంలోని స్వయం సహాయక సంఘాల సభ్యులకు సోమవారం వివిధ రకాల ఆటల పోటీలు నిర్వహించారు. అద్దంకి బస్టాండ్‌లోని మెప్మా కార్యాలయ ప్రాంగణంలో నిర్వహించిన ఈ పోటీలను మెప్మా ప్రాజెక్టు డైరెక్టర్ తేళ్ల రవికుమార్ జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం లెమన్‌విత్ స్పూన్, మ్యూజికల్ చైర్స్, స్కిప్పింగ్, పాటల పోటీలు నిర్వహించారు. ఈసందర్భంగా మెప్మా ప్రాజెక్టు డైరెక్టర్ రవికుమార్ మాట్లాడుతూ మహిళలు అన్నీ రంగాల్లో ముందంజలో ఉన్నారని తెలిపారు. ఆటల పోటీల ద్వారా మహిళల మధ్య మరింత ఐక్యత పెరుగుతోందని తెలిపారు. స్వయం సహాయక సంఘాల్లో మహిళలు ఎంతో చైతన్యవంతంగా ఉంటూ వారి కుటుంబాలకు బాసటగా నిలుస్తున్నారని కొనియాడారు. ప్రభుత్వాలు ప్రవేశపెడుతున్న వివిధ పథకాలను సద్వినియోగం చేసుకుంటూ సంఘాల్లో మహిళలు ఆర్థికంగా కూడా అభివృద్ధి సాధిస్తున్నారని వివరించారు. మహిళల సంక్షేమమే మెప్మా ధ్యేయమని తెలిపారు. విజేతలకు ఈనెల8న ప్రకాశం భవనంలోని స్పందన హాలులో నిర్వహించే మహిళా దినోత్సవ వేడుకల్లో కలెక్టర్ చేతుల మీదుగా బహుమతులు అందజేయనున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మెప్మా సిటీ మిషన్ మేనేజర్ కొండయ్య, తదితరులు పాల్గొన్నారు.

పారదర్శకంగా ఎమ్మెల్సీ ఎన్నికలు నిర్వహించాలి

అధికార యంత్రాంగానికి ఎన్నికల పరిశీలకుల ఆదేశం

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

ఎమ్మెల్సీ ఎన్నికలు స్వేచ్ఛగా, పారదర్శకంగా, ప్రశాంత వాతావరణంలో జరిగేలా చర్యలు తీసుకోవాలని ఎన్నికల పరిశీలకులు జిల్లా అధికార యంత్రాంగాన్ని ఆదేశించారు. ఉపాధ్యాయ నియోజకవర్గ పరిశీలకులు కోన శశిధర్, పట్టభద్రుల నియోజకవర్గ పరిశీలకులు కాటంనేని భాస్కర్ సోమవారం ఒంగోలు వచ్చారు. కలెక్టరేట్ లోని స్పందన హాలులో బాపట్ల, ప్రకాశం జిల్లాలకు చెందిన మైక్రో అబ్జర్వర్లకు నిర్వహించిన ప్రత్యేక శిక్షణ కార్యక్రమంలో వారు పాల్గొని పలు సూచనలు చేశారు. అనంతరం పట్టభద్రుల నియోజకవర్గ పరిశీలకులు కాటంనేని భాస్కర్ మాట్లాడుతూ ఎన్నికలు సజావుగా జరగడంలో ఎలక్షన్ కమిషన్‌కు సూక్ష్మ పరిశీలకులే కళ్లు, చెవులు లాంటి వారన్నారు. ఎన్నికల విధులలో పాల్గొనే సిబ్బంది. అందరికీ ఎన్నికల సంఘం జారీ చేసే మార్గదర్శకాలే ప్రామాణికమని, వీటిని క్షుణ్ణంగా చదువుకోవాలని సూచించారు. నిబంధనల ప్రకారం ఎన్నికల ప్రక్రియ జరగడంలో ఏమైనా లోపాలు, ఉల్లంఘనలు చోటు చేసుకున్నట్లు గుర్తిస్తే వెంటనే పైస్థాయి అధికారులకు తెలియ

మాట్లాడుతున్న ఎన్నికల పరిశీలకులు

జేయాలని సూచించారు. ఎన్నికలకు ముందు రోజే పోలింగ్ కేంద్రానికి చేరుకుని అక్కడి పరిస్థితులను, సౌకర్యాలను గమ నించాలని మైక్రో అబ్జర్వర్లకు సూచించారు. ఆ రాత్రికి అక్కడే బస చేయాలని ఆయన స్పష్టం చేశారు. ఉపాధ్యాయ నియోజకవర్గ పరిశీలకులు కోన శశిధర్ మాట్లాడుతూ ఎన్నికల ప్రక్రియలో పాల్గొనే సిబ్బంది తమకు కేటాయించిన విధులను సమర్థంగా నిర్వహించాలన్నారు. ప్రిసైడింగ్ అధికారుల పట్ల గౌరవంతో వ్యవ హరించాలన్నారు. వారికి ఎలాంటి ఇబ్బందులు కలిగించకుండా మైక్రో అబ్జర్వర్లు వ్యవ హరించాలన్నారు. మౌలిక, భద్రతాపరంగా ఏమైనా లోపాలు గమనిస్తే వాటిని సరిచేసుకునేలా సూచించాలన్నారు. పై స్థాయి అధికారుల దష్టికి కూడా వీటిని తీసుకురావాలని స్పష్టం చేశారు. మైక్రోఅబ్జర్వర్లు సకాలంలో స్పందించడం చాలా కీలకమన్నారు. ఎన్నికలు సమర్ధ వంతంగా నిర్వహించడానికి తీసుకుంటున్న చర్యలు, పిఒలకు, ఎపిఒలకు ఇప్పటికే శిక్షణ ఇచ్చిన తీరును, పోలింగ్ కేంద్రాలలో కల్పిస్తున్న సదుపాయాలు, బ్యాలెట్ బాక్సులు, ఇతర సామగ్రిని సిద్ధం చేస్తున్న విధానాన్ని జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్, బాపట్ల జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్ ఈ సందర్భంగా ఎన్నికల పరిశీలకు వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రకాశం జిల్లా ఎస్‌పి మల్లికగర్గ్, బాపట్ల జిల్లా ఎస్‌పి వకుల్ జిందాల్, బాపట్ల జేసీ కె. శ్రీనివాసులు, ప్రకాశం ఎస్‌పి కె. నాగేశ్వరరావు, ప్రకాశం డిఆర్‌ఒ బి. చిన ఓబులేసు, బాపట్ల డిఆర్‌ఒ లక్ష్మీ శివజ్యోతి, మార్కాపురం సబ్ కలెక్టర్ సేతు మాధవన్, ఒంగోలు ఆర్‌డిఒ విశ్వేశ్వరరావు, కనిగిరి ఆర్‌డిఒ సందీప్ కుమార్, ఎన్నికల నోడల్ ఆఫీసర్లు పాల్గొన్నారు.

పంట కాలువ ఆక్రమణపై ఫిర్యాదు

ప్రజాశక్తి- కంభం రూరల్

కంభం మండలం కందులాపురం పంచాయతీలో పంట కాలువకు ఇరువైపుల ఉన్న రహదారిని ఓ వ్యక్తి ఆక్రమించి నిర్మాణం చేపట్టాడు. ఈ విషయంపై షేక్ ఫజలు రహమాన్ అనే వ్యక్తి నీటి పారుదల శాఖ, రెవెన్యూ అధికారులకు సోమవారం ఫిర్యాదు చేశాడు. ఈ పంట కాలువ కంభం నుంచి కందులపురం హజరత్ గూడెం, రావిపాడు తదితర గ్రామాల పొలాలకు కంభం చెరువు నుంచి నీటిని సరఫరా చేస్తుంది. ఈ కాలువకు ఇరువైపులా రహదారి ఉంది. ఈ రహదారిపై పూర్వం ఎడ్లబండ్లు నీటిపారుదల శాఖ వాహనాలు రాకపోకలు సాగించేవి. ప్రస్తుతం ఈ కాలువ సైతం ఆక్రమించి నిర్మాణాలు చేస్తున్నారు. అయినప్పటికీ అధికారులు పట్టించుకోవడం లేదని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఉన్నతాధికారులు స్పందించి పంట కాలువ ఆక్రమణలను తొలగించాలని వారు కోరుతున్నారు.

ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలి : ఎస్‌పి

ప్రజాశక్తి - ఒంగోలు క్రైం

మహిళా సిబ్బంది విధినిర్వహణలో తమ ఆరోగ్యం, ఆనందాల కంటే ప్రజాభద్రతకే అధిక ప్రాధాన్యవి ఎస్తారని, అనారోగ్య సమస్యలున్నా కుటుంబసభ్యుల భాదపడతారని గోప్యంగా ఉంచుతాని ఎస్‌పి మల్లికగర్గ్ తెలిపారు. మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని ఎస్‌పి కార్యాలయం వద్ద ఉన్న కల్యాణమండపంలో సోమవారం వైద్యశిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్‌పి మాట్లాడుతూ మహిళా సిబ్బంది విధి నిర్వహణలో సరైన పోషకాహారం తీసుకోలేని పరిస్థితుల్లో ఉంటారని తెలిపారు. మన ఆరోగ్యం బాగుంటేనే మన కుటుంబం మన సమాజం బాగుంటుందన్నారు. ఆరోగ్యసంరక్షణ పట్ల తగిన శ్రద్ధ తీసుకోవాలన్నారు. ప్రతి రోజు క్రమం తప్ప కుండా వ్యాయామం చేయాలన్నారు. వత్తిడిని ఆధిక మించేందుకు యోగా, మెడిటేషన్ చేయాలన్నారు. వైద్యశిబిరంలో 330 మంది పరీక్షలు నిర్వహించినట్లు తెలిపారు. ఈ వైద్యశిబిరంలో డాక్టర్ డాక్టర్ హనీషా బేతూన్ ర్పింగ్ హోం వైద్యులు డాక్టర్ ప్రతిమ , డాక్టర్ స్వాతి, డాక్టర్ జోత్స్న, డాక్టర్ సంజని పోలీస్ యూనిట్ వెద్యురాలు డాక్టర్ భానుమతి, ఎఎస్‌పిలు కె.నాగేశ్వరరావు, అశోక్‌బాబు, డిఎస్‌పిలు మరియదాసు, యు.నాగరాజు, వెంకటేశ్వరరావు, సిఐ శ్రీనివాసరెడ్డి, ఆర్‌ఐలు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

సుస్థిర ప్రగతిలో ఆంధ్రప్రదేశ్ ముందంజ

- త్వరలో విశాఖ నుంచి పాలన
- గ్లోబల్ ఈవెంట్లతో వైజాగ్‌కు ప్రత్యేక స్థానం
- మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

గ్లోబల్ ఈవెంట్లతో వైజాగ్‌కు ప్రత్యేక స్థానం దక్కిందని రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్ అభిప్రాయపడ్డారు. గ్లోబల్ ఇన్వెస్టర్స్ సమ్మిట్‌లి 2023 విజయవంతం అయిన సందర్భంగా మంత్రి క్యాంపు కార్యాలయంలో వైసిపి ఆధ్వర్యంలో మంత్రి సురేష్ కేక్ కట్ చేశారు. నాయకులకు, కార్యకర్తలకు పంచి పెట్టారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మంత్రి సురేష్ మాట్లాడుతూ మనదేశంలో వ్యాపారాలు విస్తరించాలని, తమ సంస్థలు స్థాపించాలని ఎదురు చూస్తున్న పెట్టుబడిదారులకు వైజాగ్‌లోని గ్లోబల్ ఇన్వెస్టర్స్ సమ్మిట్ అద్భుతమైన గమ్యస్థానంగా నిలిచిం దన్నారు. వైజాగ్‌లో దాదాపు 50 వేలకు పైగా ఐటి నిపుణులు, లక్షలాది మంది ఫార్మా, హెల్త్‌కేర్ నిపుణులు ఉన్నారని పేర్కొన్నారు. ఇటీవల జరిగిన గ్లోబల్ టెక్ సమ్మిట్, ప్రస్తుతం జరిగిన గ్లోబల్ ఇన్వెస్టర్ సమ్మిట్ వంటి గ్లోబల్ ఈవెంట్లతో రాబోయే

కేక్ కట్ చేస్తున్న మంత్రి సురేష్

రెండేళ్లలో 5 లక్షల మంది ఐటి, హెల్త్‌కేర్, డిజిటల్ మార్కెటింగ్ ప్రొఫెషనల్స్ అందుబాటులోకి రానున్నట్లు తెలిపారు. ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డిపై నమ్మకంతో పరిశ్రమలు పెట్టేందుకు ముందుకు వస్తున్నట్లు చెప్పారు. దేశంలోనే సుస్థిర ప్రగతి సాధించే అంగ్రగ్రామి రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్‌ని తీసుకెళ్లడమే ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి లక్ష్యమన్నారు. త్వరలో విశాఖ నుంచే రాష్ట్ర ప్రభుత్వం పాలన సాగుతుందన్నారు. రెండు రోజులు జరిగిన గ్లోబల్ ఇన్వెస్టర్స్ సమ్మిట్ సంధర్భంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి రూ. 13 లక్షల కోట్లు పెట్టుబడులు వస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎఎంసి చైర్మన్ ఉడుముల శ్రీనివాసరెడ్డి, ఎఎంసి మాజీ చైర్మన్ ఒంగోలు మూర్తిరెడ్డి, ఎంపిపి దొంతా కిరణ్ గౌడ్, జడ్‌పిటిసి చేదూరి విజయభాస్కర్, జిల్లా కో ఆప్షన్ సభ్యుడు సయ్యద్ షాబీర్ బాషా, వైసిపి మండల కన్వీనర్ కొప్పర్తి ఓబుల్‌రెడ్డి, పుల్లలచెరువు మండల వైసిపి కన్వీనర్ బివి సుబ్బారెడ్డి, సర్పంచి రామావత్ అరుణాబాయి, నాయకులు ఐవి.సుబ్బారావు, పిచ్చయ్య, హరిబాబు, రాములు నాయక్ తదితరులు పాల్గొన్నారు.